# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 7 | జూన్, 2023 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-7 | బహిరంగ వేదిక |
| 8-10 | ఆలంబన క్షేత్రం |
| 11 | తెలంగాణ |
| 11-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | ఛత్తీస్ గఢ్ |
| 17 | ఇతర రాష్ట్రాలు |
| 17 | ఏ.ఐ.పి.ఎస్.కే.ఏ. |
| 18 | కలం స్నేహితులు |
| 19 | వివాహ వేదిక |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 21 | సౌందర్యమస్తు |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక పేజీ |


## "శిష్ట కరణ గీతం"

*పాడరా! మన జాతి సౌరభాన్ని,*
*పొగడరా! మన జాతి వైభవాన్ని,*
*కొనియాడరా! మన జాతి గౌరవాన్ని,*
*చాటి చెప్పరా! మన జాతి సుఖ్యాతిని.*

**//పాడరా//**

*కలం పట్టువాడు మన శిష్టకరణమేనట,*
*మనమంతా వాగ్దేవి సంతానమేనట,*
*చిత్ర గుప్తుని వంశస్తులం, మనమేనట,*
*ఉన్నత ఉద్యోగాలలో మనమేనట.*

**//పాడరా//**

*ఐ ఏ ఎస్ లు, ఐ పి ఎస్ లు, సి ఏ లు, మనమేనట,*
*లాయర్లు, డాక్టర్లు, ఇంజినీర్లు మనమేనట,*
*విద్య బోధించు, ఉపాధ్యాయులం మనమేనట,*
*మేధావులున్న జాతి మన శిష్ట కరణమేనట.*

**//పాడరా//**

*మహాకవుల కుటుంబం మనదేనోయి,*
*గొప్ప కళాకారులున్న జాతి మనదేనోయి.*
*ఇందు గలడు, అందు లేడని సందేహము*
*వలదోయి...*
*ఎందెందు వెదికినా కనిపించేది, మన*
*కరణమేనోయి...*
*శిష్టకరణమేనోయి*

**//పాడరా//**

*వంగ మనది, కళింగ మనది,*
*ఉత్తర దక్షిణాది ప్రాంతాలు మనవేనోయీ,*
*శిష్టకరణాల గడప లేనిదే...*
*ఈ ఇలపై ఊరే లేదోయీ...*
*లేనే లేదోయీ...*

**//పాడరా//**

*ఈ జగతి సృష్టికి మూలం బ్రహ్మయితే...*
*ఈ ప్రగతికి మూలం శిష్టకరణమే నోయీ.*
*పాడరా! మన జాతి సౌరభాన్ని,*
*పొగడరా! మన జాతి వైభవాన్ని,*

**//పాడరా//**


***- వాడాడ ఉమామహేశ్వర్ రావు***
***ఖరగపూర్***








## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురించి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## బోర్డు పరీక్షల్లో టాపర్లు

వివిధ బోర్డు పరీక్షల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో పలువురు శిష్టకరణం యువతీ యువకులు మంచి మార్కులు సాధించారు. ఇక్కడ కొందరి పేర్లను అందిస్తున్నాము. మన దృష్టికి రాని వారు ఇంకా చాలా మంది ఉండవచ్చు. అందరికీ లేఖ అభినందనలు తెలుపుతూ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుతోంది.

**10వ తరగతి బోర్డు పరీక్షలలో టాపర్ల జాబితా - 2023**

| క్ర. సంఖ్య | విద్యార్థి పేరు | తండ్రి పేరు | తల్లి పేరు | స్థలం | బోర్డు | పొందిన గ్రేడ్ / % మార్కులు | తరగతి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | డబ్బీరు రక్షిత్ | డబ్బీరు జానకి రామయ్య | డబ్బీరు పుష్ప లత | హైదరాబాదు | TSBIE | 100% | 10 |
| 2 | ఎం. ద్రాక్షాయణి సాయి సీర్షిక | మంత్రి కిరణ్ | | | APBSE | 99.16% | 10 |
| 3 | శివం వెంకట లక్ష్మీ ప్రసన్న | శివ్వం వీ. భీమేశ్వర్ | | శ్రీకాకుళం | APBSE | 99% | 10 |
| 4 | కొప్పర సాయి గ్రీష్మ | కొప్పర ఉమామహేశ్వర్ రావు | | విశాఖపట్నం | APBSE | 98% | 10 |
| 5 | మంత్రి రమిత | మంత్రి సూర్యనారాయణ మూర్తి | మంత్రి శ్రీ సత్య | బెంగళూరు | ICSE | 97% | 10 |
| 6 | ఉరిటి చరణ్ | ఉరిటి విద్యాసాగర్ | | విశాఖపట్నం | APBSE | 96.70% | 10 |
| 7 | కుప్పర జనిషా రాణి | కె. సతీష్ కుమార్ | | పాల్కొండ | APBSE | 96.60% | 10 |
| 8 | బెహెరా సాయి ప్రణయ్ పట్నాయక్ | బెహరా రామ్ శంకర్ పట్నాయక్ | బెహెరా కళ్యాణి రాణి | విశాఖపట్నం | CBSE | 96% | 10 |
| 9 | డొంకాడ మోనిక | డి. దామోదర్ రావు | | | APBSE | 95.60% | 10 |
| 10 | ఎస్. శ్రీనాగ యోగిత | ఎస్. సతీష్ కుమార్ | ఎస్. ధర్మావతి | విజయవాడ | APBSE | 94% | 10 |
| 11 | హర్షిత్ పట్నాయక్ | సుధాకర్ పట్నాయక్ | దీప్తి పట్నాయక్ | ప్రకాశం | APBSE | 91% | 10 |

**12వ తరగతి బోర్డు పరీక్షలలో టాపర్ల జాబితా - 2023**

| క్ర. సంఖ్య | విద్యార్థి పేరు | తండ్రి పేరు | తల్లి పేరు | స్థలం | బోర్డు | పొందిన గ్రేడ్ / % మార్కులు | తరగతి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్రణతి మార్కొండ పట్నాయక్ | ఎం. పి. హరికృష్ణ | ఎం. పి. విజయ గౌరి | బొబ్బిలి | APB | 98.80% | 12 |
| 2 | వాడాడ లిఖిత | వాడాడ చంద్ర మోహన రావు | వాడాడ స్వప్న | హైదరాబాదు | TSBIE | 98.70% | 12 |
| 3 | జి. మణికంఠ సాయి గణపతి | జి. శ్రీనివాస్ రావు | | శ్రీకాకుళం | APB | 97.40% | 12 |
| 4 | మురహరరావు సాయి త్రిశాంక్ | | | విశాఖపట్నం | APB | 97% | 12 |
| 5 | నాగూరు ప్రసన్న లక్ష్మి | ఎన్. సుధాకర్ రావు | ఎన్. కోమలి | విజయనగరం | APB | 96.70% | 12 |
| 6 | ఎస్. యశశ్రీ | ఎస్. నాగభూషణ్ | ఎస్. భారతి | హైదరాబాదు | TSBIE | 96.17% | 12 |
| 7 | హారిక మురళి | ఎస్. మురళి | కె. మాలిని | బెంగళూరు | KSB | 95% | 12 |
| 8 | బలివాడ తనిష్క్ చంద్ర పాత్రో | బి. సుభాష్ చంద్ర పాత్రో | బి. రాజేశ్వరి పాత్రో | రాయ్ పూర్ | CBSE | 94.70% | 12 |
| 9 | వి. పవిత్ర | వి. జె. పట్నాయక్ | వి. శాలిని | హైదరాబాదు | TSBIE | 91% | 12 |

*- ఆర్తి పట్నాయక్ సంకలనం*

*(ఆర్తి పట్నాయక్ ఐస్కా (AISKA) లో కూడా క్రియాశీల సభ్యురాలు. త్వరలోనే టాపర్ల ను సన్మానించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బృందంలో ఆమె కూడా ఉన్నారు.)*

## శిష్టకరణాలతో వెలుగొందిన జలుమూరు

గ్రామ దేవత ఉత్సవాలు జరుపుకునే పాత రోజులను గుర్తు చేసుకుంటూ, అఖిల భారతశిష్టకరణ సంఘం (ఐస్కా) అధ్యక్షుడు శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు శిష్టకరణం ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని మారుమూల స్వస్థలం గ్రామమైన జలుమూరుకి 10 మే, 2023న శిష్టకరణాలు తరలివచ్చారు. పూజానంతరం అసోసియేషన్ ముఖ్య సభ్యులు మెజారిటీ హాజరైనందున శిష్టకరణముల అంశాలతో అనధికారిక సమావేశం ప్రారంభమైంది. రాష్ట్ర సంఘాలను బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చలు జరిగాయి.

హాజరైన ప్రముఖ శిష్టకరణములు: శ్రీ ఉమా మహేశ్వరరావు, AP స్టేట్ సిస్టాకరణం అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సదాశివుని కృష్ణ, డైరెక్టర్, AP సిస్టాకరణం కార్పొరేషన్, శ్రీ గుమ్మా ఉమా శంకర్, శ్రీ పోలుమహంతి జగన్మోహన్ రావు, శ్రీ డబ్బీరు వెంకటరావు, శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్, బగ్గం జోగా రావు, శ్రీ రఘు, శ్రీ గౌరీశ్వరరావు, శ్రీ ప్రభాత్ పట్నాయక్, శ్రీ సుధాకర్ పట్నాయక్, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, డబ్బీరు శ్రీనివాస్ రావు (వాసు), శ్రీ బెహరా రామచందర్ రావు, శ్రీ బెహరా షానుముఖ రావు, శ్రీ డబ్బీరు సత్యప్రసాద్, శ్రీ బద్రీమహంతి వెంకటరావు, శ్రీ గోదాబా ప్రభాకర్ దాస్, శ్రీ మానాపురం భాస్కర్ రావు, శ్రీ సదాశివుని బాబు రావు, శ్రీ పి.ఎన్. మూర్తి పట్నాయక్, శ్రీమతి నిర్మలా మూర్తి, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీమతి బిందు రాణి, బాసంగి తిరుపతిరావు, శ్రీ మణిపాత్రుని సత్యనారాయణ, శ్రీ బగ్గం కూర్మారావు, శ్రీమతి డబ్బీరు వసంత లక్ష్మి, శ్రీ డి.వి.ఆర్.మూర్తి (శరత్కవి), శ్రీ ఉరిటి పార్వతీశ్వరరావు, శ్రీ ఉమామహేశ్వరరావు. , శ్రీ గౌరీ శంకర్, శ్రీ & శ్రీమతి మోటూరి నారాయణరావు, శ్రీ ఉరిటి జయరామ్, శ్రీ దశమంత్రి నరేష్ పట్నాయక్, శ్రీ మంత్రి నరసింహారావు, శ్రీ శేఖరమంత్రి నరహరి నాథ్, శ్రీ మహేశ్వర్ నాగుమంత్రి మొదలగువారు.



శ్రీ & శ్రీమతి డబ్బీరు కృష్ణారావు గారు సభ్యులందరికి శాలువా మరియు జ్ఞాపికతో సత్కరించి, కార్యక్రమానికి హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కీర్తి కిరీటాలు

## సివిల్స్ లో మెరిసిన శిష్టకరణ ఆణిముత్యం



ఏ గంట ఏం చదవాలో ప్రణాళికతో ముందుకెళ్తే తప్పకుండా విజయం సాధిస్తారన్న దాంట్లో సందేహం లేదని నిరూపించాడు, మన శిష్టకరణం ఆణిముత్యము మోడల్ కాలనీకి చెందిన చి. తరుణ్ పట్నాయక్. సివిల్స్‌లో ఆయన 33 వ ర్యాంకు సాధించారు.

పట్టుదల గుర్తించి, ప్రోత్సహించిన తరుణ్ పట్నాయక్ తండ్రి ఎంఆర్‌కే పట్నాయక్ ఎల్ఐసీలో గుమాస్తా. తల్లి వైజాగ్ ఫుడ్స్ కంపెనీలో డైరెక్టర్. చిన్నప్పట్నుంచి ఐఏఎస్ అవుతానని కొడుకు చెబుతుంటే మొదట్లో మామూలుగా తీసుకున్నా, పట్టుదలను గమనించి ప్రోత్సహించారు. తరుణ్ 2020 లో ఇంజినీరింగ్ పట్టా సాధిస్తే ఆ ఏడాది లోనే సివిల్స్‌లో 99 వ ర్యాంకుతో నేషనల్ అకాడమీ ఆఫ్ ఆడిట్ అండ్ అకౌంట్స్‌లో అధికారిగా ఉద్యోగం. 2022 బ్యాచ్ లో 33 ర్యాంకుతో తమ బిడ్డ ఐఏఎస్‌కు ఎంపికయ్యాడన్నారు. "సిలబస్ కోసం సామాజిక మాధ్యమాల్లో వీడియోలను వినియోగించుకున్నా. ఓ వైపు ఉద్యోగంలో నిత్యం ఎనిమిది గంటలపాటు సేవలందిస్తూనే మిగిలిన సమయాన్ని చదువుకునేందుకు ఉపయోగించుకున్నా. 2020 లో చేసిన తప్పులు పునరావృతం కాకుండా ఏపాఠ్యాంశంలో మార్కులు తగ్గాయో బేరీజు వేసుకుని వాటిపై మరింత దృష్టిని సారించడంలో మెరుగైన ర్యాంక్ సాధించేందుకు వీలైంది" అని తరుణ్ తెలిపారు. తరుణ్ కు లేఖ అభినందనలు.

## ఉత్తమ విజ్ఞాన వేత్త గా డా. భీమారావు



డా. రఘుపాత్రుని భీమా రావు గారు గౌరవనీయులైన మంత్రిగారు శ్రీ ప్రదీప్ కుమార్ అమత్ (అటవీ మరియు పర్యావరణ శాఖామాత్యులు, పంచాయతీరాజ్, త్రాగునీరు & ప్రజాసంబంధాల కార్యకలాపాలు, మాజీ ఒడిస్సా అసెంబ్లీ స్పీకర్, ఆర్థిక మంత్రి, ఆరోగ్య శాఖామాత్యులు) గారిచే తేదీ 11, మే, 2023, నేషనల్ టెక్నాలజీ డే అండ్ జియోమిన్ టెక్ సింపోజియం, భువనేశ్వర్ లో ఉత్తమ విజ్ఞానవేత్తగా జ్ఞాపిక ను అందుకున్నారు.

## ఏపి పదవ తరగతి స్టేట్ రెండవ ర్యాంక్ మన అమ్మాయే




విశాఖపట్నం నాయుడుతోట వాస్తవ్యులు, పెందుర్తి శిష్టకరణం సంఘం సభ్యులు శ్రీ మంత్రి కిరణ్ గారి అమ్మాయి చి. మంత్రి ద్రాక్షాయణి సాయి శ్రీక 6-5-2023 నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 595/600 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు తో ఉత్తీర్ణురాలయింది. పెందుర్తి శిష్టకరణసంఘం జాయింట్ సెక్రటరీ శ్రీ రవికుమార్ గారి సోదరుని కుమార్తె. ఈమెకు అభినందనలు తెలియజేద్దాం.

## శ్రీకాంత్, మోహనరావులకు పురస్కారాలు

హైదరాబాద్ లో తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, SV ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ సాహిత్య సంబరాలు లో 100వ అంతర్జాల కవి సమ్మేళనంలో భాగంగా 1000 మంది కవులలో అత్యంతసాహిత్య ప్రతిభను అందించిన 100 మందిలో ఒకరి గా గుర్తించి శ్రీ డబ్బీరు శ్రీకాంత్, వైజాగ్ మరియు శ్రీ విష్ణుమహంతి తారక రామ మోహన్ రావు, భద్రాచలం కు అందించిన జాతీయ సాహిత్య ప్రశంసా పురస్కారములు.





## శిష్టకరణం యువత కు ప్రేరణ - చి. అశ్రిత



సివిల్స్‌లో విజయం సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలని లక్షల మంది పోటీదారులు బరిలోకి దిగుతారు. విజయం మాత్రం కొద్ది మందికే. ఆ కొందరిలో ఉండాలంటే, అంత ఆషామాషీ కాదు. మనోబలంతో, గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే, విజయం తేలికే అంటున్నారు చి. నౌపాడ ఆశ్రిత.

ఆర్థికంగా అంత ఉన్నత కుటుంబం కాదు. చదివింది డిగ్రీ. మొదటి రెండు ప్రయత్నాల్లో విఫలం. అయినా సరే తన పై తనకున్న ఆత్మవిశ్వాసంతో పట్టుదల గా శ్రమించి తాజాగా విడుదలైన సివిల్స్ ఫలితాల్లో 315 ర్యాంకు సాధించారు. వైజాగ్ లో విశాలాక్షి నగర్ లో ఉంటున్న ఈమె తండ్రి శ్రీ వీరవసంతరావు ప్రైవేటు ఉద్యోగి, తల్లి శ్రీమతి స్వాతి గృహిణి, తమ్ముడు విశ్వే ఆనీష్ . బీఎస్సీ చదివిన ఈమె చాల మందికి మార్గదర్శకంగా నిలిచారు. తన విజయం వెనుక కృషి ఇలా వివరించారు.

విశాఖలో ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదివా. నగరంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (బయోకెమిస్ట్రీ) 2016 లో చేశా. ఒక రీసెర్చ్ సంస్థ లో సామాజిక అంశాల పై పని చేసా. ఈ సమయంలో సివిల్ సర్వీస్ గురించి తెలుసుకున్నా. సమాజ అభివృద్ధిలో అధికారుల పాత్ర ఎలా ఉంటుందో తెలియడంతో ఆటు వైపు దృష్టిసారించా.

లక్ష్యం పై ఒక ఖచ్చితమైన అభిప్రాయం వచ్చిన వెంటనే ఉద్యోగం వదిలి శిక్షణ కొరకు దిల్లీకి బయలుదేరా. ఆర్థికంగా ఇబ్బంది అయినా సరే, కుటుంబ సభ్యులు ఆ సమయంలో తోడు గా నిలిచి నన్ను దిల్లీ పంపించారు. ఆప్షనల్ గా ఆంత్రోపాలజీ ఎంచుకున్నా. 2019 నుంచి మొదటి రెండు సార్లు కనీసం ప్రిలిమ్స్ కూడా దాటలేదు. ఆ సమయంలో కరోనా పరిస్థితులు కొంత ఇబ్బంది కలిగించాయి. తొలి రెండు సార్లు విజయం సాధించలేకపోవటానికి గల కారణాలను విశ్లేషించుకొని కాస్త మెరుగ్గా సిద్ధమయ్యా. పరీక్షలో ప్రాధాన్యాంశాలు ఏమిటో అవే చదివా. 60 నుంచి 70 వరకు నమూనా పరీక్షలు రాశా. ఆ తరువాత మెయిన్స్‌కు ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. ఇంటర్వ్యూ కోసం దిల్లీ, హైదరాబాద్‌లోని కొందరు నిపుణుల సలహా తీసుకున్నా. కొన్ని వీడియోల ద్వారా తెలుసుకున్నా.

మొదటి రెండు ప్రయత్నాల్లో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించలేని నేను, మూడో ప్రయత్నం లో ఇంటర్వ్యూకు వెళ్లడంతో, ఆ సమయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తో ఫోన్ లో మాట్లాడితే వారెంతో ప్రోత్సహించారు. వారి మాటలే నాకు ఉపశమనం కలిగించాయి. ఈ పరీక్షకు సిద్ధమయ్యే చాలామంది సమయం వృథా కాకుండా ఫోన్లు స్విచాఫ్ చేసేస్తారు. నేను ఒత్తిడిని జయించడానికి ఫోన్‌లో మాట్లాడేదాన్ని.

నేను. చేసిన ఉద్యోగం, ఏ ఏ ప్రాంతాల్లో చేశాను, ఐఏఎస్ అధికారి ఎలా ఉండాలి, డిగ్రీ నేపథ్యం, పర్యావరణం, వర్తమాన వ్యవహారాల పైన అరగంట పాటు ముఖాముఖి సాగింది.

సివిల్స్‌కు సన్నద్ధమయ్యే' ప్రతి ఒక్కరూ తమను తాము బలంగా నమ్ముకోవాలి. తుది జాబితాలో తప్పక మన పేరుంటుందనే నమ్మకం ఉండాలి. సివిల్స్ సాధనకు ఏడాదిన్నర సమయం పడుతుంది. మానసికంగా ఇందుకు సిద్ధపడాలి. తుది జాబితాలో పేరు కనిపించేసరికి చాలా సంతోషం అనిపించింది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ఆనందం మాటల్లో వర్ణించలేనిది. రెవెన్యూ సర్వీసెస్ రావొచ్చని భావిస్తున్నా.

చి. ఆశ్రిత ముందు, ముందు మరిన్ని విజయాల తో దూసుకుపోతూ మన యువత కు ప్రేరణ, మార్గదర్శి కాగలరని లేఖ ఆశిస్తూఉంది.

*- ఈనాడు సౌజన్యం తో జె.వి.చంద్రబాబు.*

## శ్రీ దివాకర్ కు దాసరి చలనచిత్ర పురస్కారం



హైదరాబాద్ లో చలనచిత్ర ప్రముఖులచే ప్రతిష్టాత్మకమైన "దాసరి చలన చిత్ర పురస్కారం" అందుకున్న శ్రీ దుగ్గివలస దివాకర్ రావు గారు, మీకు అభినందనలు. ప్రశంసలు అందజేస్తున్నది "లేఖ". మీకు శుభం కలగాలని, దేవుడు ఆశీర్వాదములు మీపై వుండాలని ఆకాంక్షిస్తున్నది "లేఖ".

# కీర్తి కిరీటాలు

## సెమ్స్ పరీక్షలో చి. మంజులకు రెండో ర్యాంక్



హైదరాబాదుకు చెందిన SOF (SEMS OLYMPIAD FOUNDATION ) వారు ప్రతిసంవత్సరం జాతీయ స్థాయిలో నేషనల్ టాలెంట్ సెర్చ పరీక్షను ఒకటవ తరగతి నుండి పన్నెండవ (ఇంటర్మీడియట్) తరగతి విద్యార్థులకు లెక్కలు, సైన్స్, ఇంగ్లీషు, కంప్యూటర్స్, కామర్స్, సోషల్ సబ్జెక్టులలో నిర్వహిస్తారు. అటువంటి పరీక్షలో 2023 సం.కు గాను శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ముద్దాడ గ్రామానికి చెందిన మన శిష్టకరణంకు చెందిన 9 వతరగతి విద్యార్థిని చి. బలివాడ మంజుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో SEMS పరీక్షలో రెండవర్యాంకు సాధించింది. అభినందనలు.

## సమాజ సేవ కు లయన్స్ క్లబ్ సత్కారం



విజయవాడ లోని అన్నేవారి కళ్యాణమండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో, లయన్స్ క్లబ్ విజయవాడ స్మైల్ వారు ఈ సంవత్సరం లో చక్కని సేవా కార్యక్రమాలు చేసినందుకు మన శిష్టకరణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ సెక్రటరీ మరియు డిస్ట్రిక్ట్ లయన్స్ ప్రింట్ మీడియా ఇన్ ఛార్జి అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ ను అభినందిస్తూ, లయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గారి చేతులమీదుగా ఘనంగా సన్మానం చేశారు.

## పాలకొండ న్యాయవాద సంఘ ఉపాధ్యక్షునిగా శ్రీ శివదాసు



పాలకొండ, పార్వతీపురం, మన్యం జిల్లా శిష్టకరణం న్యాయవాది అయిన శ్రీ అల్లెన శివదాసు గారు పాలకొండ న్యాయవాద సంఘ ఉపాధ్యక్షునిగా ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్నుకోబడినందుకు అభినందనలు. ఈయన పాలకొండ కోర్టు లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు.

## ప్రభుత్వ ప్రతిభ అవార్డు కు చి.లలిత ఎంపిక

ప్రభుత్వ పాఠశాలలో చదివి, రాష్ట్ర ప్రభుత్వ మెరిట్ అవార్డులకు ఎంపికైన ఒకే ఒక్క శిష్టకరణం విద్యార్థి చి. డబ్బిరు లలితా సాయి (డబ్బిరు కన్నాజీరావుకుమార్తె, ఫోన్ 8341120339) ఎంపీఎల్ హైస్కూల్, ప్రకాశరావుపేట, వైజాగ్ నుండి.

ఆమెకు Xవ తరగతి పరీక్ష 2023లో 586/600 వచ్చింది. ఆమెకు హృదయపూర్వక అభినందనలు

## నేషనల్ ఎక్సలెన్సీ సర్వీస్ అవార్డు 2023



విశాఖపట్నం జిల్లాపరిషత్ హాల్ వేదికగా జరిగిన ఇంటర్నేషనల్ సర్వీస్ లెజెండ్ అవార్డ్ అండ్ కాన్ఫరెన్స్ 2023 కార్యక్రమంలో నిర్వాహకులయిన వరాహ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అండ్ నేషనల్ కన్స్యూమర రైట్స్ కమిషన్ వారు మన శిష్టకరణ ప్రజావైద్యులు, సమాజ హితమే తన జీవిత గమనముగా మార్చుకొని గత 18 సం.ల నుండి ప్రజలకు ఉచిత వైద్య సేవలు, అనేక రక్తదాన శిబిరాలు, వృద్ధాశ్రమాలకు, అనాధాశ్రమాలకు, గిరిజన గ్రామాల ప్రజలకు, ఉచిత సేవలు అందిస్తున్న డా. కుప్పిలి సురేష్ బాబు గారికి, నేషనల్ ఎక్సలెన్సీ సర్వీస్ అవార్డు 2023 ను ముఖ్య అతిథులు రిటైర్డ్ జడ్జి శ్రీ చంద్రకుమార్, స్టేట్ కన్స్యూమర్ కోర్టు కమిషన్ మెంబర్ జడ్జి శ్రీ సివి సూర్యభాస్కరం మరియు ట్రస్ట్ చైర్మన్ శ్రీ ప్రసాద్ గార్ల చేతులు మీదుగా ప్రదానంచేశారు.

వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## ఏజెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు గా శ్రీ మోహన్ రావు



ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో ఉన్న జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఇంటిగ్రేటెడ్ విశాఖపట్నం రీజియన్ కు అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీ సాలూరు మోహన్ రావు కి అభినందనలు

## బెంగళూరు లో "దోశ దోశ" ప్రారంభం




కుమారి అంకిత అరవిందన్ చే "దోశ దోశ" అను మరో కొత్త ఫలహార శాల ( రెస్టారెంట్) "బ్యాక్ స్ట్రీట్" బెంగుళూర్ లో ప్రారంభించబడినది. ఇక్కడ దక్షిణ భారతదేశ ఫలహారాలు, భోజనం అందించబడుతుంది.




ఈమె చెన్నయ్ నివాసితులైన శ్రీ అరవిందన్, డబ్బీరు జయంతి ల తనయ. ఈ సందర్భంగా కుమారి అంకిత కు అభినందనలు తెలుపుతూ లేఖ టీమ్.

దయచేసి మన శిష్టకరణ నారి "దోశ దోశ" రెస్టారెంట్ కు వెళ్లి ఆహారాన్ని రుచి చూసి ఆనందించి ఆశీర్వదించండి.

https://maps.app.goo.gl/dXShNnXhj5vAoEt28?g_st=iw




## జీవవైవిధ్య సంరక్షణ రాష్ట్ర పురస్కార ప్రధానం



తిరుపతి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ లో జరిగిన ఒక కార్యక్రమంలో గుంటూరు పట్టణంలో గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం మురళినగర్ కు చెందిన శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్టు అధినేత్రి, మన శిష్టకరణ ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి డాక్టర్ కుప్పిలి కీర్తిపట్నాయక్ కి ఆహూతుల సమక్షంలో జీవవైవిధ్య సంరక్షణ రాష్ట్ర పురస్కారాన్ని ప్రదానంచేశారు.

ఈ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, గతంలో కూడా చాలా పురస్కారాలు అందుకోవడం జరిగిందని, ప్రత్యేకంగా ఈ ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వవారి పురస్కారం అందుకోవడం తో తన బాధ్యత మరింత

## డా.శ్రీధర్ మార్గదర్శకంలో మొదటి డాక్టరేట్



డబ్లు.ఐ. ప్రసాదరావు కుమారుడు డా. డబల్యూ. శ్రీధర్ ఎరబాడు, శ్రీకాకుళం కి చెందినవారు. శ్రీధర్ ప్రస్తుతం కె.ఎల్. యూనివర్సిటీ లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈయన వివిధ జాతీయ అంతర్జాతీయ పత్రికలలో ప్రచురింపబడిన దాదాపు 60 పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈయన పర్యవేక్షణలో, మార్గదర్శకంలో 5-5-2023 లో శ్రీ గణేష్ కి పి.హెచ్.డి. లభించింది. ఇది శ్రీధర్ గారి మార్గదర్శకత్వంలో లభించిన మొదటి డాక్టరేట్.


NOTIFICATION

## సంపాదకీయం

### ఒక వేగుచుక్క లా మే నెల

సమస్త శిష్టకరణం బంధువులకు "లేఖ" హృదయ పూర్వక నమఃస్సుమాంజలి.

శిష్టకరణము బిడ్డ లకుశిష్టకరణం తల్లిదండ్రులకు ఈ మే నెల నిజముగా అద్భుతమైన ఫలితాలు , అప్రహీత విజయాలు చేకుర్చినదని చెప్పవచ్చు.

కరణం కలం బలం, కరణం బుర్ర వెరసి పదవతరగతి ,ఇంటర్మీడియేట్ మరియు సివిల్స్ లో సాధించిన విజయాలు.

ఏపీ పదవ తరగతి లో స్టేట్ రెండవ స్థానం తో చి. దాక్షాని ఒక మెరుపు మెరిసింది. అలాగే పది ,ఇంటర్ లో అత్యధిక ఉత్తీర్ణతో పాటు అత్యధిక మార్కులు స్కోర్ చేయడం జరిగింది. 99 తో ప్రథమ శ్రేణి ఉద్యోగం వచ్చినా అలాగే 8గంటలు ఉద్యోగ శిక్షణ తీసుకుంటూ ,కఠోర శ్రమ తో 33 రాంక్ తో ఐ ఎ యస్ సాధించిన చి.తరుణ్ పట్టుదల శ్లాఘనీయం. అలాగే మహిళల్లో చి. ఆశ్రిత ..రెండుసార్లు ప్రిలిమ్స్ వరకు పోకపోయిన , ఎన్ని అవాంతరాలు ఎదుర్కొన్న మొక్కవోని పట్టుదలతో తో 315రాంక్ సాధించడం..ఆమె కష్టపడిన తీరు మానసికముగా నిలబడి న ధైర్యం నిజము గా ప్రస్తుత శిష్టకరణ యువత కు ముఖ్యముగా యువతు ల కు ప్రేరణ, స్ఫూర్తి దాయకం మరియు మార్గదర్శకం.

వీరందరికీ "లేఖ" బృంద హృదయపూర్వక అభినందనలు.

ఈ సమయము లో మనము ఓ బి సి గురించి చర్చిచడం చాలా సందోర్భోచితం. ఎందుకంటే వుబికి ఉంది ఉంటె ఇదే 33 రాంక్ మనకి పోయిన సవత్సరమే వచ్చేది. . ఇప్పుడు ఈ 315 కాస్త 150 కి వచ్చినా అతిశయోక్తి కాదు. అలాగే ఎంతో మంది శిష్టకరణ యువత పోటీ పరీక్షల్లో ఎడ్జ్,సరిహద్దుల్లో వచ్చి ఆగిపోతున్నారు. ఇలాటి వారికి ఓ బి సి ఒక వరం,,ఎం తో మంది ఆశా వాహులు ఇప్పుడు ఎదురుచూస్తున్నారు. ఒక జీవితం ఒక కుటుంబం ఉన్నత స్థానానికి చేరుకోవడానికి ఓ బి సి ఎంతో ఉపయోగపడుతుంది. ఇంతకు ముందు లేఖ లో పేర్కొన్నట్లు ఈ సంవత్సరం చాలా కీలకం. రాజకీయనాయకులు కు మనము అవసరం అయిన దేశ ,రాష్ట్రాల ఎన్నికల సమయం. ఇప్పుడే మనము ,మన శిష్టకరణము రాజకీయ నాయకులు వారి వారి పట్టు పెంచుకుంటూ...ఓబీసీ కొరకు ప్రయత్నాలు చేయవలసిన తరుణం. మన సంఘ నాయకులు చెపుతూన్నదాన్ని బట్టి ఓబీసీ ఆఖరు దశలో ఉన్నదని. అది తొందరగా జరిగి మన శిష్టకరణ బిడ్డల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తుంది అని ఆశిద్దము.

అంతే కాక క్రియాశీలక రాజకీయాల్లో మనవారి పాత్ర అందరికీ తెలియచేసేటట్లు చేయడానికి లేఖ లో ఒక పేజీ కేటాయించడం జరిగింది. "రాజకీయాల్లో శిష్టకరణాలు" అని.. ఏదో ఒకరోజు ఎమ్మెల్యే ,ఎంపీ గా నిలబడే స్థాయి కి చేరు కోవలంటే వారిని మనము ప్రోత్సహించాలి. అన్ని రాజకీయ పార్టీ లో మనవారు ఉన్నారు.

మొత్తానికి ఈ విధముగా మే నెల మనవారికి చాలా ఆశాజనకము గా ఒక వేగుచుక్క లా కనిపిస్తుంది.

-జన్నుమహంతి వెంకట చంద్రబాబు

## ముఖాముఖీ

### ఆదర్శప్రాయమైన పారిశ్రామికవేత్త

*గొప్ప పారిశ్రామికవేత్తలు తమ పిల్లలకు తాము వ్యవస్థాపకులు కావాలనుకునే రంగంలోని కంపెనీకి సంబంధించిన అన్ని విభాగాల్లో అవసరమైన అర్హతలు మరియు అనుభవాన్ని పొందాలని సలహా ఇస్తారని మనం సాధారణంగా చదువుతాము. ఈరోజు, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో "మధీస్" వ్యవస్థాపకుడు మరియు CEO గా, అవసరమైన అర్హతలు సంపాదించి, సంబంధిత అనుభవాన్ని పొంది, విజయవంతమైన వ్యవస్థాపకుడిగా మారిన కిరణ్ శ్రీనివాస్ కంటిమహంతి మనతో ఉన్నారు. ఆయన మాటలు విందాం.*

***కిరణ్ గారు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు మీ ప్రయాణాన్ని మాతో పంచుకోండి***

నేను మొదట్లో నా చదువులపై దృష్టి పెట్టాను మరియు కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ (B.Com.), తర్వాత బ్యాచిలర్ ఆఫ్ లా, MBA మరియు MA (సైకాలజీ) పొందాను. ఉత్పాదక సంస్థలో HR| Ops ప్రొఫెషనల్ గా నా ప్రయాణం మొదలైంది. ఇక్కడ నేను టెక్నాలజీ ల్యాండ్‌స్కేప్‌లో వేగవంతమైన మార్పులను చూశాను. అపారమైన కృతజ్ఞతతో, మా వినయపూర్వకమైన కన్సల్టెంట్ల బృందం ఒక మార్గదర్శక సంస్థగా ఎలా రూపాంతరం చెందిందో నేను ప్రతిబింబిస్తున్నాను. 2008లో, "మాచెర్" ఒక కన్సల్టింగ్ సంస్థగా ఉద్భవించింది, ఇది తరువాత మదీస్ టెక్నో కన్సల్టింగ్‌గా పరిణామం చెందింది-టెక్-ఓరియెంటెడ్ సొల్యూషన్స్ మరియు ఇంక్యుబేషన్‌లో రాణిస్తున్న సంస్థ. దేశంలో పూణే, బెంగళూరు మరియు హైదరాబాద్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా UAE మరియు USలో ఉనికిని కలిగి ఉన్న మదీస్ సుమారు 265 మంది ప్రతిభావంతులైన సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాన్ని కలిగి ఉన్నారు. మేము Java, .Net, DevOps, Android మరియు iOs వంటి అధిక డిమాండ్ ఉన్న టెక్నాలజీలలో మా నైపుణ్యం కలిగిన వనరులు మరియు ఉత్పత్తులను అందించడంలో ప్రసిద్ధి చెందాము. అదనంగా, నేను కెన్వాల్ట్‌తో ఫిన్‌టెక్, ఇ-కామర్స్‌లో క్రాఫ్ట్‌సిండియన్‌తో డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు మెటావర్స్, VR మరియు AR ద్వారా డిజిటల్ యుగాన్ని రూపొందించే లక్ష్యంతో మోక్షర్‌లోకి ప్రవేశించాను.

***జీవితంలో మీ టర్నింగ్ పాయింట్ ఏమిటి, దానికి ప్రధాన ప్రేరేపకులు ఎవరు?***

టెక్నాలజీ కన్సల్టింగ్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగంలోకి ప్రవేశించడం నిస్సందేహంగా నా జీవితంలో ఒక మలుపు. ప్రతి విజయవంతమైన స్టార్టప్ ఒక ప్రేరణ. ప్రతి విఫలమైన అవకాశం నన్ను నేను అన్వేషించడానికి మరియు సవాలు చేసుకోవడానికి నన్ను ప్రేరేపిస్తుంది. అత్యున్నత స్థాయి నాణ్యతను నిర్ధారించడం ద్వారా నాకు మరియు కంపెనీకి మద్దతు ఇవ్వడంలో నిరంతరం ముఖ్యమైన పాత్ర పోషించిన నా సతీమణి సుధకి గణనీయమైన మొత్తంలో క్రెడిట్ వెళుతుంది.



***మన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో మీరు ఏమి పంచుకుంటారు?***

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు సాంకేతిక ఔత్సాహికులతో నేను ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలనుకుంటే, అది అన్వేషణాత్మక మనస్తత్వం యొక్క విలువ. ఈ వేగవంతమైన ప్రపంచంలో, అపూర్వమైన వేగంతో పురోగతులు సంభవించినప్పుడు, ఉత్సుకత స్ఫూర్తిని స్వీకరించడం చాలా కీలకం. మన అభిరుచులు, ప్రతిభ మరియు సమిష్టి కృషిని కలపడం ద్వారా, మన ప్రస్తుత వాస్తవాలను అధిగమించి, మంచి రేపటిని సృష్టించగలమని నా కెరీర్ మరియు అనుభవాలు నాకు నేర్పించాయి.

| | | |
|---|---|---|
| **తండ్రి** | : | కె రామ చంద్ర ప్రసాద్ |
| **తల్లి** | : | దివంగత కె హేమలత |
| **భార్య** | : | సుధా మాధురి కె |
| **స్వస్థలం** | : | కాకినాడ |

***మీ సంఘం కార్యకలాపాలు దాతృత్వంతో సహా***

నా వృత్తిపరమైన కార్యకలాపాలకు వెలుపల, వృద్ధాశ్రమం మరియు అంధ పాఠశాలకు మద్దతు ఇవ్వడంలో నేను కొంతమంది గొప్ప వ్యక్తులతో కలిసి పని చేస్తున్నాను. ఈ ప్రయత్నాలు నాకు ఉద్దేశ్య స్పృహను అందిస్తాయి మరియు సమాజానికి అర్థవంతమైన మార్గాల్లో సహకరించడానికి నన్ను అనుమతిస్తాయి.

***లేఖపై మీ వ్యాఖ్యలు***

సంఘాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి ఒక మార్గం. బాగా చేసారు లేఖ మరియు దాని బృందం.

***కిరణ్ శ్రీనివాస్ నుండి మా ఔత్సాహిక యువతకు స్పష్టమైన సందేశం "ఎల్లప్పుడూ అన్వేషించండి, మరియు ఆవిష్కరణ ప్రయాణం వృద్ధి అవకాశాలతో నిండి ఉంటుంది. మిమ్మల్ని మరియు మీ సామర్థ్యాన్ని విశ్వసించడం ద్వారా, మీరు మీ క్రూరమైన కలలను అధిగమించే భవిష్యత్తును రూపొందించుకోవచ్చు". అతను మన శిష్టకరణం కమ్యూనిటీకి ఉద్యోగ అవకాశాలను అందించడానికి సిద్ధంగా ఉన్నారు మరియు దాని కోసం www.madhees.comని సందర్శించవచ్చు. తన ప్రయాణంలో విజయానికి కొత్త సరిహద్దులను చేరుకోవాలని లేఖ ఆకాంక్షిస్తుంది.***

# బహిరంగ వేదిక

## ప్రపంచీకరణ పేదల ఉపాంతీకరణ కు దారితీసింది

**సామాజిక-సాంస్కృతిక కోణంలో సామాజిక-ఆర్థిక వాస్తవం ఆధారంగా చాలా ప్రాథమిక ఆలోచనతో చర్చను ప్రారంభిద్దాం...**

"మనం మన పొరుగువారిని ఎలా ప్రేమించాలో మనం నిజంగా కనుగొన్నప్పుడు, పెట్టుబడిదారీ విధానం సాధ్యం కాదు, మరియు మార్క్సిజం అవసరం లేదు."

కానీ, నిజానికి, నేటి ప్రపంచంలో, ప్రపంచీకరణ అన్ని విధాలుగా మరియు జీవితంలోని అన్ని అంశాలలో, అన్ని భౌగోళిక సరిహద్దులకు అతీతంగా, సామాజిక-సాంస్కృతిక, సామాజిక-ఆర్థిక, మతం మొదలైన అన్ని స్థాయిలను ప్రభావితం చేస్తూ, కేంద్ర దశను తీసుకుంది.

గ్లోబలైజేషన్ కారణంగా పేదలను ఉపాంతీకరణ చేయడం అనే అంశం యొక్క ప్రధాన ఇతివృత్తాన్ని ఉంచుతూ, ఉపాంతీకరణ యొక్క సాహిత్యపరమైన అర్థాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. ఉపాంతీకరణ అంటే 'అంచులలో నివసించే' వారికి అవకాశాలు మరియు ఫలితాలను తిరస్కరించి, 'కేంద్రంలో' ఉన్నవారి అవకాశాలు మరియు ఫలితాలను మెరుగు పరిచే ప్రక్రియ. ఇది ధనిక మరియు పేదల మధ్య వివక్షత మరియు సామాజిక విభజనను మిళితం చేస్తుంది.

ఇప్పుడు, ప్రపంచీకరణ అంటే ఏమిటి? ఇది ప్రాథమికంగా ప్రపంచంలో పరస్పర అనుసంధానాన్ని విస్తరించే ఒక దృగ్విషయం. ప్రపంచీకరణ అనేది కేవలం ఆర్థిక దృగ్విషయం కాదు - ఇది సాంస్కృతిక, రాజకీయ, సామాజిక, చట్టపరమైన మరియు మతపరమైన జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

ప్రపంచీకరణ అనుభవాలు భిన్నంగా ఉంటాయి. మన భౌగోళిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక స్థానం మనం ప్రపంచీకరణను ప్రధానంగా అవకాశంగా లేదా ప్రధానంగా ముప్పుగా చూస్తున్నామా అనే దానిపై ప్రభావం చూపుతుంది. ఒకే వ్యక్తి కూడా ప్రపంచీకరణ యొక్క సానుకూల మరియు ప్రతికూల అంశాలను అనుభవించవచ్చు.

ప్రపంచీకరణ వల్ల విస్మరించకూడని కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి: నిరుద్యోగం, సామాజిక క్షీణత మరియు పోటీ కష్టాలు మొదలైనవి. ప్రపంచీకరణ దేశం యొక్క సామాజిక-ఆర్థిక స్థితిని ఎలా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందో మీకు తెలుసా? ఇది అభివృద్ధి చెందని దేశాల దోపిడీకి దారి తీస్తుంది. మానవ ప్రమేయం ఎక్కువగా అవసరం లేని ఆధునిక సాంకేతిక అభివృద్ధిని విస్తృతంగా ఉపయోగించడం వల్ల ఇది నిరుద్యోగితను పెంచుతుంది.

ఇప్పుడు ఇటీవలి అభివృద్ధిలో మనం చిన్న డిపార్ట్‌మెంటల్ షాపుల నుండి రోజువారీ అవసరాలను కొనుగోలు చేయడం కన్నా, మాల్స్ నుండి కొనుగోలు చేయడానికి ఇష్టపడతాము. ఈ వాణిజ్య మాల్స్ విదేశీ పెట్టుబడిదారులకు నేరుగా ప్రయోజనం కలిగించే వివిధ విదేశీ ఉత్పత్తులతో మనకు సేవలు అందిస్తాయి, ఇది దేశ మూలధనంకి నష్టం.

ఇది వినియోగదారువాదం యొక్క హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వాలు ప్రైవేటీకరణ కారణంగా సామాజిక సంక్షేమం నుండి వైదొలగుతున్నందున, సామాజిక భద్రత & సంక్షేమంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. చిన్న పరిశ్రమలు మరియు చిన్న వ్యాపారాలపై ప్రభావం చూపుతుంది. ఇక్కడ పెద్ద పరిశ్రమల పోటీ కారణంగా చిన్న, కుటీర పరిశ్రమలు ఎదగలేవు.

ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ సెక్టార్‌లోని విదేశీ బ్రాండ్‌లు, ప్రధాన వేదికను తీసుకుని మార్కెట్‌లో ఎక్కువ భాగాన్ని ఆక్రమించుకున్నాయి. ఇది స్థానిక ఉత్పత్తులపై ప్రభావం చూపుతుంది. ఉదాహరణకు, చైనీస్ తయారు చేసిన వస్తువులు చాలా తక్కువ ధరలకు విక్రయించబడుతున్నాయి, వీటిని ఏ భారతీయ ఉత్పత్తిదారుడు సవాలు చేయలేడు, ఇక్కడ ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉంటుంది, ఇది వాటి మూసివేతకు లేదా దివాళా కు దారి తీస్తుంది. ప్రపంచీకరణ వల్ల ఇంకా చాలా నష్టాలు ఉన్నాయి. విప్లవాత్మక ప్రపంచీకరణ వల్ల ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందని దేశాల్లో పేదలు అణచివేతకు గురవుతున్నారని అనుకోవాలి కదా? మనిషి ఈగను పట్టుకోలేనప్పుడు చీమల మీద అడుగు వేస్తాడని బాగా చెప్పారు. అసమానతలను మరింతగా పెంచే విభజన, మరియు ప్రపంచాన్ని కోర్ మరియు పెరిఫెరీగా విభజించడానికి ఇది ప్రధాన అంశం. దేశాల లోపల మరియు దేశాల మధ్య సామాజిక -ఆర్థిక అంతరం పెరుగుతుంది. ధనికులు మరింత ధనవంతులుగా మారుతున్నారు, పేదలు మరింత పేదలుగా మారుతున్నారు.

ప్రపంచంలోని ఆరు బిలియన్ల ప్రజలలో, 1.2 బిలియన్ల మంది తీవ్ర పేదరికంలో లేదా రోజుకు 1 యూఎస్ డాలర్ లేదా అంతకంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. కేవలం 3 బిలియన్ల కంటే తక్కువ మంది ప్రజలు రోజుకు $2 లేదా అంతకంటే తక్కువ డబ్బుతో జీవిస్తున్నారు.

ప్రపంచ జనాభాలో 19 శాతం ఉన్న పారిశ్రామిక దేశాలు, ప్రపంచ వస్తు-సేవ వాణిజ్యంలో 71%, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిలో 58 శాతం మరియు మొత్తం ఇంటర్నెట్ వినియోగదారులలో 91% వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో ప్రతిరోజు US$ 1.5 బిలియన్ల కంటే ఎక్కువ మార్పిడి జరుగుతోంది. 1997లో విదేశీ పెట్టుబడి US$ 400 బిలియన్లకు చేరుకుంది, ఇది 1970ల స్థాయికి ఏడు రెట్లు ఎక్కువ. 1983 మరియు 1993 మధ్యలో, US ట్రెజరీ బాండ్ల క్రాస్-బోర్డర్ అమ్మకాలు సంవత్సరానికి $30 బిలియన్ల నుండి $500 బిలియన్లకు పెరిగాయి.

అంతర్జాతీయ బ్యాంకు రుణాలు 1975లో $265 బిలియన్ల నుండి 1994లో $4.2 ట్రిలియన్లకు పెరిగాయి. ప్రపంచంలోని 200 మంది అత్యంత ధనవంతులు 1998కి ముందు నాలుగు సంవత్సరాలలో వారి నికర విలువను రెట్టింపు చేసి, $1 ట్రిలియన్ కంటే ఎక్కువ కు చేరారు. అగ్రశ్రేణి ముగ్గురు బిలియనీర్ల ఆస్తులు, తక్కువ అభివృద్ధి చెందిన అన్ని దేశాల 600 మిలియన్ల జనాభా ఉమ్మడి GNP కంటే ఎక్కువ.

చివరగా, గ్లోబలైజేషన్ అనేక ప్రతికూల ప్రభావాలను కలిగి ఉండడం వల్ల, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందని దేశాలకు చాలా బలమైన ప్రజాస్వామ్యం మరియు అటువంటి సమూల మార్పులను కొనసాగించడానికి రాజకీయ సంకల్ప శక్తి అవసరం అని చెప్పడం ద్వారా నేను అంశాన్ని ముగించాలనుకుంటున్నాను.

ప్రపంచీకరణ యొక్క అన్ని కోణాలను నియంత్రించడానికి ప్రపంచ ప్రభుత్వం లేదు, మరియు చాలా కొద్ది మంది మాత్రమే దాన్ని కోరుకుంటారు. అయినప్పటికీ ప్రపంచీకరణను, అందరూ దాని ప్రయోజనాలను ఆస్వాదించేలా నిర్వహించడానికి, మరింత సమగ్రమైన గ్లోబల్ గవర్నెన్స్ అవసరం-అలాంటి అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ బహుళపక్ష సూత్రం ఆధారంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పాల్గొనే వారందరికీ ప్రాథమిక నియమాలను వివరిస్తుంది.

ప్రపంచీకరణ అనేది ప్రపంచంలోని అపరిష్కృతంగా కనిపించే అనేక సమస్యలకు సమాధానం కావచ్చు. అయితే దీనికి సమానత్వం మరియు న్యాయాన్ని నిర్ధారించే, రాజకీయ సంకల్పం కలిగిన బలమైన ప్రజాస్వామ్య పునాదులు అవసరం.

*- ఆర్తి పట్నాయక్ (రచన 2014)*

## ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు (మే 3)

మన శిష్టకరణాలలో ఎక్కువమంది జర్నలిస్టులుగా, వార్తలు ప్రజలకు చేరవేసే టీవీ ఛానెళ్ళ యజమానులుగా, దినపత్రిక, సోషల్ మీడియా లేదా టీవీ జర్నలిస్టులుగా కత్తిమీద సాము లాంటి వృత్తిని అత్యంత ఇష్టంగా స్వీకరించి నిబద్ధతతో నిర్వహించి, పలువుర మన్ననలు పొంది విజయాలు సాధిస్తున్నందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము.

ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు(మే 3)

## సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ ఏర్పాటు

AP రాష్ట్రంలోని తల్లితండ్రులు, వయోవృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రస్థాయి కౌన్సిల్ తోపాటు జిల్లాల వారిగా వృద్ధుల సంక్షేమ కమిటీ లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర గురువారం వేర్వేరుగా ఉత్తర్వులు జారీచేశారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల నిర్వహణ, సంక్షేమ చట్టం- 2007 (కేంద్ర చట్టం నంబర్ 36) ప్రకారం వారికోసం సమర్థమైన నిబం ధనలను అమల్లోకి తెచ్చింది. ఆ చట్టంలోని సెక్షన్ 32లోని సబ్ సెక్షన్ (2) సబ్ సెక్షన్ (1) ద్వారా అందిన అధికారాలను అమలు చేసేందుకు 'తల్లిదం డ్రులు, వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించి పౌరుల నియమాలు (రూల్స్)-2011ను ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిపై చేసింది. 2007 కేంద్ర చట్టం, ఆంధ్రప్రదేశ్ తల్లితండ్రుల, వయోవృద్ధుల నిర్వహణ నియమాలు-2011 ప్రకారం తాజాగా రాష్ట్రస్థాయి కౌన్సిల్, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు.

*-జె.వి.చంద్రబాబు*

# బహిరంగ వేదిక

## ఇది మీకు తెలుసా? మహాభారత యుద్ధంలో శిష్టకాయస్తులు

కళింగ రాజ్యం అతి పురాతనమైనది. రామాయణ,మహాభారత గాథలలో కళింగ రాజుల ప్రసక్తి ఉంది

కాళిదాసు వ్రాసిన " రఘు వంశం" లోనూ, దండి వ్రాసిన " దశకుమార చరిత్ర " లోనూ కళింగ సంస్కృతి కొనియాడ బడింది. కళింగ రాజులు బలిచక్రవర్తి సంతతి వారిగా చెప్పబడారు. కళింగ గాంగులు బాహ్య కుమారుడైన అత్రి సంతతి వారట. అందుకే వీరు ఆత్రేయ గోత్రీకులు. అత్రి కుమారుడైన చంద్రుని వంశములోనివారు గనుక చంద్ర వంశ క్షత్రియులన్నారట. చంద్రుని కుమారుడు బుధుని వంశములో పురూరవ, ఆయు, నహుష, యయాతి, తుర్వసులు జన్మించారు. తుర్వశునకు చాలా కాలము వరకు సంతానము లేదు. గంగాదేవిని ఆరాధించగా గాంగేయుడను కుమారుడు జన్మించాడు. గనుక ఈ వంశమునకు గాంగ వంశము అన్నారట.

మహాభారత యుద్ధు జరిగి ఇప్పటికి సుమారు 5222 సంవత్సరములైందని చరిత్ర కారుల అంచనా. మరి కొందరు చరిత్ర కారులు 2200 సంవత్సరములు మాత్రమే అయిందని అంటున్నారు. హర్యానా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములోని కొంత భాగం ఈ నాటి కురుపాంచలదేశం.

మహాభారత యుద్ధంలో ఇప్పటి బీహారు, బెంగాల్,.ఒరిస్సా ప్రాంతాల రాజులు- అంటే ఆనాటి మగధ, విదేహ, అంగ, వంగ, కళింగ దేశాల రాజులు అస్సాంలోని ప్రాగ్జ్యోతిష పురాధీసుడైన భగదత్తుడూ కౌరవులకు అండగా నిలిచారు ( ఈ భగదత్తుడు కంసుని కుమారుడు).వీరుగాక సౌవీర రాష్ట్రాన్ని పాలిస్తుండిన జయద్రథుడు, గాంధార దేశస్థుడైన శకుని య, తిగర్తి,.కేకయ, శిభిముద్ర దేశాల అధిపతులు కూడా కౌరవులకు అండగా నిలిచారు. యాదవులలో శ్రీకృష్ణుడు పాండవుల పక్షం కాగా బలరాముడు తటస్థుడయ్యాడు. యాదవులల్ు " వృష్ణి " అనే తెగలో సాత్యకి పాండవుల పక్షం కాగా కృతవర్మ కౌరవ పక్షం అయ్యాడు. అంటే ఆనాటి మధ్య ప్రదేశ్, గుజరాత్, గంగానదీ తీరంలోని రాజులు మాత్రమే పాండవుల పక్షంగా నిలిచారు. మొత్తంపైని పాండవుల పక్షాన ఏడు అక్షోహిణీల సైన్యం ఉండేది. కౌరవ పక్షాన పదకొండు అక్షోహిణీల సైన్యం ఉండేది భీష్మ, ద్రోణులు కౌరవ పక్షాన ఉండి కూడా పాండవుల పట్ల అభిమానంతో వ్యవహరించారు.

మహాభారత యుద్ధ కాలంలో గౌడ దేశంతో కూడిన కళింగ దేశాన్ని చిత్రాంగదుడనే గాంగవంశపు రాజు పరిపాలించేవాడు. ఈతడు దుర్యోధనుని మేనమామ. చిత్రాంగదుడు కౌరవులకు పంపిన సైన్యంలో 60వేల రథాలు, 10వేల ఏనుగులూ ఉన్నాయట. కళింగ రాజ్యం ఏనుగులకు ప్రసిద్ధి ( గనుకనే గాంగ వంశపు రాజుల తర్వాత కళింగ దేశాన్ని పరిపాలించిన ఓఢ్ర రాజులు గజపతి రాజులని చెప్పుకున్నారు) మహాభారత యుద్ధము జరిగే నాటికి కళింగ దేశ ముఖ్య పట్టణము రాజపురం.

మహాభారత యుద్ధములో కౌరవుల తరుపున పోరాడడానికి కళింగ రాజుచే పంపబడిన సైన్యంలో అధిక సంఖ్యాకులు గౌడ దేశపు బ్రాహ్మణులు. ద్రోణుడు, కృపాచార్యుడు, అశ్వత్థామ బ్రాహ్మణులై యుండి యుద్ధ వీరులుగా ప్రఖ్యాతి వహించారు గదా! శుంకులు, కణ్వులు, శాతవాహనులు, బృహత్పలాయనులు, విష్ణు కుండీన వంశీయులు వీరంతా బ్రాహ్మణులైననూ భుజబల సంపన్నులై రాజ్యపరిపాలన చేయలేదా. అదే విధంగా రాజనీతి, విలువిద్యల నెరిగిన గౌడ బ్రాహ్మణులు మహాభారత యుద్ధములో కౌరవుల పక్షాన యుద్ధం చేశారు. కాని కౌరవులు ఓడిపోయారు. అంటే కళింగ రాజ్యములోని వీరులనేకులు వీరస్వర్గాన్ని అలంకరించారు. మహాభారత యుద్ధములో ఇరుపక్షాలలో అధిక సంఖ్యాకులు చనిపోతారనీ ఫలితంగా చనిపోయిన వీరుల స్త్రీలు తక్కువ కులాల వారితో వివాహాలు చేసుకోవలసి వస్తుందనీ ఆ విధంగా వర్ణ సాంకర్యం జరుగుతుందనీ అర్జునుడు ముందుగానే ఊహించాడని భగవద్గీత లోని ఈ క్రింది శ్లోకం వలన మనకు అర్థమౌతున్నది

శ్లో,, అధర్మాభి భావాత్కృష్ణ ప్రుష్యన్తి కులస్త్రియః

స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణ సంకరః

మహాభారత యుద్ధములో వంగదేశములోని గౌడ బ్రాహ్మణ వీరులు అధిక సంఖ్యలో చనిపోయిన కారణంగా వారి స్త్రీలు స్వజాతి (బ్రాహ్మణ).పురుషులు దొరకని కారణంగా



క్షత్రియును వివాహం చేసుకున్నారు. ఆనాటి నుండి వంగదేశములోని గౌడ బ్రాహ్మణులు శిష్ట కాయస్తులు(క్షత్రియులు)గా చెప్పుకోనారంభించారు. ఐతే వంగదేశములోని శిష్ట కాయస్తులు అందుకు అంగీకరించలేదు. శిష్ట కాయస్తులు గా మారిన గౌడ బ్రాహ్మణుల సంఖ్య హెచ్చుగా నున్నందున వారి మాటే నెగ్గింది అని ఆనాటి శాసనముల వలన అర్థమౌతున్నది. శిష్ట కాయస్తులే శిష్టకరణములు.

*గుంపస్వామి కరకవలస*
*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు*
*విజయనగరం.*

## "అసామాన్య విశాఖలో విశాఖమాన్యులు"

అసామాన్య విశాఖలో విశాఖమాన్యులు అనే పుస్తకంలో శ్రీ మోదు రాజేశ్వరరావుగారి పబ్లికేషన్ రెండో విడతలో 250 మంది విశాఖపట్నం ప్రముఖులను పరిచయంచేశారు. దీనిలో 250 మందిలో మన శిష్టకరణాలు ఈ 6 గురు మాత్రమే ఉన్నారు..కనీసం ఇరవై మంది ఉండాలి.

1) శ్రీ కుప్పిలి వెంకటేశ్వరరావు

2) శ్రీ సి యస్ యన్ పట్నాయక్

3) శ్రీ బలివాడ కాంతారావు

4) శ్రీ కొండవలస లక్ష్మణరావు

5) శ్రీ ఏ వీ జగన్నాథరావు పట్నాయక్

# ఆలంబన క్షేత్రం

## మాస్టారు కుటుంబానికి సాయం

కురుపాం మండల కేంద్రంలోని శివ్వన్నపేటకు చెందిన పెదపెంకి వెంకటరమణ (గుడ్డి మాస్టారు) తీవ్ర అనారోగ్యంతో ఐ మృతి చెందగా ఆయన చిన్నకుమార్తె చంద్రకళ తలకొరివి పెట్టిన విషయం పాఠకులకు విదితమే. ఈ మేరకు స్థానిక యువత, పూర్వ విద్యార్థులు మాస్టారు కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో వాట్సాప్ గ్రూప్‌లో విషయం తెలియపరచగా, దాతలు అంతా 22 వేలు రూపాయలు వరకు వితరణగా అందజేయగా, పూర్వ విద్యార్థులు రూ. 11 వేలు వితరణగా అందజేశారు. మొత్తం రూ. 33 వేలు వెంకటరమణ మాస్టారు కుటుంబ సభ్యులకు కురుపాం ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్, స్థానిక యువత అందజేశారు.



## జగదీష్ పట్నాయక్ పెళ్లికానుక

కంచిలి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జగదీష్ పట్నాయక్ గత కొద్ది కాలంగా తన తల్లి జ్ఞాపకార్థం, శ్రీ కంచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఎంతోమంది నూతన వధువులను ఆశీర్వదించి చీర జాకెట్ తో పాటు 10000 రూపాయల నగదును పెళ్ళి కానుకగా అందజేస్తున్న తరుణంలో, ఇటీవల ఒక రోజు 15 మంది నూతన వధువులకు ఆశీర్వదించి, కానుకలను అందజేసి, ఈకార్యక్రమాన్ని ఎల్లవేళలా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పలరాజు, మురళి పట్నాయక్, ప్రవీణ్ సోమేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, నూతనవధువుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు



## శిష్టకరణాలకు ఉచిత న్యాయసేవలు




మనశిష్టకరణ ప్రముఖ న్యాయవాది, విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ తోణంగి రవికుమార్ (రిటైర్డు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ తోణంగి భక్తవత్సలం గారి అబ్బాయి) న్యాయ సేవలవసరమైన మన శిష్టకరణాలకు ఉచితంగా న్యాయ సేవలందించడానికి ముందుకు రావడం అభినందనీయం. దయచేసి మనవారంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకుంటారని కోరుకుంటున్నాను. ఈ ఉచిత న్యాయసేవలు వారంలో ఒకరోజు మాత్రం ఉంటుంది.

ఏరోజు? ఏ సమయం?

ప్రతి ఆదివారం

ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు

చిరునామా..

శ్రీ కృష్ణా కాంప్లెక్స్, రవీంద్రనగర్, లాస్టు బస్ స్టాపు, విశాఖపట్నం – 530040

ఫోన్ – 9963134512

## శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ సేవ కార్యక్రమాలు





1. 200 పైగా ప్రజల కు చల్లని పానీయాల వితరణ: శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఈరోజు ఎండలు మండిపోతున్న కారణంగా దాహార్తిని తీర్చే ప్రయత్నంలో, మురళి నగర్ లో 200 పైగా ప్రజలకు శ్రీ భువనేశ్వరి అమ్మవారి పేరు మీద శ్రీ కృష్ణారావు మాష్టారు గారు, చల్లని ఆర్గానిక్ హెర్బల్ (పుదీనా, కొత్తిమీర, అల్లం, కర్వేపాకు, పచ్చిమిర్చి, సబ్జాగింజలు నిమ్మరసం) మజ్జిగ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ కృష్ణారావు మాష్టారు గారు, శ్రీ వినోద్, కె, ప్రసాద్ గారు, శ్రీమతి మాధురి, మా సంస్థ సభ్యులు సభ్యులు శ్రీమతి ఫణిభూషణి, మరియు కుప్పిలి రమాదేవి తదితర పెద్దలు పాల్గొన్నారు.

2. మహిళలకు వితరణ: కావు తుంగ్లాంలో జరిగిన కార్యక్రమంలో దివంగత కుప్పిలి శ్యామలాంబ పట్నాయక్ పేరిట, శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పేద మహిళలకు భోజనం ప్లేట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, మజ్జిగ అందజేశారు.

ఈ కార్యక్రమాలు నిర్వహించిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్.

## హెచ్ బీ కోలనీలో చలివేంద్రం ఏర్పాటు

హెచ్ బీ కోలనీ ఆఖరి బస్టాప్ దగ్గర శ్రీసత్యసాయి భజనమండలి (హెచ్ బీ కోలనీ శాఖ) కన్వీనర్ శ్రీ ఎం హెచ్ ఎస్ వి ప్రసాదరావు సారథ్యంలో మండు వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చే మహా సంకల్పంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.






ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మా డిప్యూటీ మేయర్ శ్రీ మళ్ళ అప్పలరాజు హాజరు కాగా విశ్రాంత కల్నల్ కుప్పిలి శ్రీనివాస రావు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణం అసోసియేషన్ అద్యక్షులు శ్రీ జి జి ప్రభాకర్ దాస్ ప్రత్యేక అతిథులుగా హాజరై కార్యక్రమ నిర్వాహకుల ను అభినందించారు.

భజనమండలి టీం లీడర్ శ్రీమతి రాణి ప్రసాదరావు మరియు కార్యకర్తలు మజ్జిగ పంపిణీ చేసారు.

## ఉచిత వైద్య శిబిరం

7-5-2023 ఆదివారంనాడు బొబ్బిలి పట్టణంలో ఉచిత వైద్యశిబిరం, డా. బెహరా ప్రవీణ్, (విజయనగరం) చే విజయవంతముగా జరిగింది.



# ఆలంబన క్షేత్రం

## చలివేంద్రం లో సీతమ్మధార సభ్యుల వితరణ



సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం.హెచ్.ఎస్.వి ప్రసాదరావు గారి సారధ్యంలో శ్రీ సత్యసాయి భజనమండలి ఆర్వర్యంలో మండుటెండలో దాహార్తు ఉపశమనం కోసం అప్రతిహతంగా కొనసాగుతున్న చలివేంద్రం లో మే 15 న సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ గారి వితరణతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది.

వందలాది బాటసారుల దాహార్తిని తీరుస్తున్న ఈ చలివేంద్రంలో సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ గారి తో పాటు ప్రధాన కార్యదర్శి శ్రీ కోటిపాం రామశంకర రావు గారు, కన్వీనర్ శ్రీ సాలూరు మోహన్ రావు గారు, సహ కోశాధికారి సదాశివుని శ్రీనివాసరావు మరియు కార్యవర్గ సభ్యులు, భజన మండలి టీం లీడర్ శ్రీమతి మండవకురిటి రాణి ఇతర సభ్యులు సేవలందించారు.

## క్యాన్సర్ హాస్పిటల్ లో అన్నదానం



తెలుగు రాష్ట్రాల వడ్డీలు కుల పరిరక్షణ సమితి, వి ఎస్ ఫ్రెండ్స్ సర్కిల్, నందివాడ సుబ్రమణ్యం సంయుక్త నిర్వహణ లో ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, హైదరాబాద్ లో 300 వందల మందికీ మధ్యాహ్నం ఉచిత భోజనం పంపిణీ చేయడం జరిగింది.

పేషంట్స్ కి ఒక రకం మనకో రకం అనే భావన లేకుండా మనము ఏదైతే తింటామో వారికీ అలాంటి భోజనమే పంపిణీ చేసాము. అంతేకాదు పేషంట్స్ కి మనో ధైర్యం ఇచ్చేందుకు మా కుటుంబ సభ్యులందరు వారితోనే సహబంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ పేరూరి సత్యనారయణ, శ్రీమతి లక్ష్మి శ్యామల, పేరూరి చంద్ర మౌళి, సాయి శ్రీ, వంశీ చైతన్య, నందివాడ సుబ్రమణ్యం, తులసి సంతోష్, వినుకొల్లు నరేంద్ర, మోటేపల్లి కుమార్ శర్మ, తొటింపు రాజ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ఇండియా లోనే 6-ఆరో స్థానం లో నిలిచి అనేక మంది కీ సేవలు అందిస్తున్న బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి, NTR ట్రస్ట్ ఆధ్వర్యంలో, కటిక పేదవాడి దగిరనుండి అపర కోటేశ్వరుని దాక అనేక మందికి తరతమ భేదములు లేకుండా సేవలు అందిస్తు ఎందరికో ఆరోగ్య రక్షణ ప్రదాతగా నిలిచింది. అలాంటి ఆసుపత్రిలో ఈ రోజు పేషంట్స్ కీ ఉచిత భోజనం పంపిణీ చేసే భాగ్యం కలగడం యంతో అదృష్టం భావిస్తున్నా అని శ్రీ పేరూరి సత్యనారాయణ తెలిపారు.

## శిష్టకరణ ఫౌండేషన్ ఉచిత సేవలు

శిష్టకరణ ఫౌండేషన్ ద్వారా ఈ క్రింది సేవలు మీకు అందజేయబడతాయి

ఈ సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ రాసి డిప్లమో చేద్దామనుకునే విద్యార్థిని, విద్యార్థులకు మూడు సంవత్సరాల డిప్లమాను హాస్టల్ వసతితో, భోజన సదుపాయంతో ఉచితంగా అందిస్తూ ఉన్నాము.

మన ఉత్తరాంధ్రలో ఏ ఊర్లోనైనా ఆ గ్రామ ప్రజలు మా ఊర్లో ఐదు నుండి పదిమందికి కంటి ఆపరేషన్లు అవసరం అని తెలియజేస్తే శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో, వారి ఊరు నుండి బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేస్తూ వారికి కంటి చికిత్స చేసి తిరిగి వారి ఊరికి క్షేమంగా అప్పగించే బాధ్యత తీసుకుంటున్నాము.

అదేవిధంగా ఏ ఊర్లోనైనా ఆ గ్రామం వాళ్లు, మా ఊర్లో వలానా సందర్భంగా, ఫ్రీ మెడికల్ క్యాంప్ పెట్టండి అని అడిగితే తక్షణమే అపోలో హాస్పిటల్ వారి సహకారంతో మీ ఊర్లో మెడికల్ క్యాంపు పెట్టి, అవసరమైన మందులు ఉచితంగా ఇస్తాము.

Ph. 7569340298

(గమనిక - ఒక వాట్సాప్ గ్రూప్ లో నుండి పై వివరాలు సేకరించడం జరిగింది. అవసరార్థులు పైన ఇచ్చిన నెంబర్ లో స్వయం గా వారితో మాట్లాడి నిర్ధారణ చేసుకోగలరు.)

## మరోసారి మేమున్నాము అని చాటిన గాజువాక ప్రతినిధులు



మన శిష్ట కరణ కుటుంబ సభ్యురాలు గాజువాక ప్రాంత నివాసి శ్రీమతి బలివాడ విజయకుమారి గారు మూత్రపిండ వ్యాధితో బాధపడుతూ, ఆర్థికంగా, మానసికంగా గా చాలా ఇబ్బందుల్లో ఉన్నందున గత నెల 6వ తేదిన మన గాజువాక సంఘ కార్యవర్గం స్వంతంగా రు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన విషయం మీ అందరికి విదితమే. ఈ క్రమంలో మన గాజువాక శిష్ట కరణ కుటుంబాలులో దాతలు అందరూ మా కార్యవర్గ విజ్ఞప్తి మేరకు మంచిమనసుతో, మానవతా దృకృధంతో, కులాభిమానంతో 29 వేల 09 రూపాయలు డొనేట్ చేసి వారి ఉధార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ మొత్తాన్ని సదరు కిడ్నీ వ్యాధి బాధితురాలు శ్రీమతి బలివాడ విజయకుమారి గారికి గాజువాక శిష్ట కరణ సంఘ కార్యవర్గ సభ్యుల చేతులమీదుగా అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె, ఆమె కుటుంబ సభ్యులు దాతలు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియపర్చమని కోరారు. ఈ కార్యక్రమం లో శ్రేయతులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతి రావు, కరకవలస గౌరీప్రసాదరావు, N. వెంకటేశ్వరరావు పట్నాయక్, లకనాపురం ఉమా, డబ్బీరు హరి, ప్రతాప రావు శ్రీనివాసరావు, M. S. ప్రసాదరావు, పొట్నూరు ఫణింద్ర, మణిపాత్రుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గాజువాక కార్యవర్గం తరపున ప్రతి ఒక్క దాతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ 20 వ కార్యక్రమం

శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి ఆదిత్య నగర కి చెందిన శ్రీ కళ్లేపల్లి రమేష్ కి నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్ ప్రమాదంలో కాలు, చేతులకు శస్త్ర చికిత్స జరిగింది. వృత్తి రీత్యా ఏ పనీ చేయలేక ఇబ్బందుల్లో ఉన్నారు. గ్రూప్ స్పందించి ఆర్థిక సహాయం అందివ్వగా మొత్తం వచ్చిన అమౌంట్ రూ. 43,111/-. ఈ మొత్తం అమౌంట్ లో ఒక సాధారణమయిన వేయింగ్ మిషన్ ధర 7,500/- మరియు పెద్ద జిగ్ జాగ్ వేయింగ్ మిషన్ 20,000/- లను మన గ్రూప్ బంధువులు సమక్షంలో కొని వాటి తాలూకా ఇన్వాయిస్ లను మరియు మిగిలిన బ్యాలన్స్ అమౌంట్ రూ. 15,611/- కొంతమంది గ్రూప్ సభ్యుల సమక్షంలో కళ్లేపల్లి రమేష్, మరియు శ్రీమతి కళ్లేపల్లి సుజాత స్వగృహం లో అండచేయం జరిగింది. మరియు శిష్ట కరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ని స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన శుభ తరుణంలో బంధువుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుక జరుపుకోవడం జరిగింది. – అడ్మిన్స్.



## శిష్టకరణ లిఫ్టింగ్ హేండ్ 5 వ ఈవెంట్

గరివిడిలో, రామేశ్వర కాలనీలో ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తుడైన మన బంధువు, బలివాడ మహేష్ గారికి లిఫ్టింగ్ హ్యాండ్ సభ్యులైన సర్వశ్రీ త్యాడ ప్రసాద్ గారు, బగ్గాం జోగారావు, ఇప్పలవలస గోపి, మరియు గరివిడి శిష్టకరణ సంఘ నాయకులు పట్నాయకుని శంకర్రావు, వాండ్రంగి వెంకటేష్ గారు, డొంకాడ రామచంద్ర రావు గారి సమక్షంలో రు. 31,500/- నగదు రూపంలో మరియు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా, మన సంఘ సభ్యులు మరియు శిష్టకరణ సంఘం నాయకులు, మహేష్ గారి ఫ్యామిలీకి ధైర్యం చెప్పి, ముందు ముందు వైద్య, విద్య పరంగా, ఏ రకమైన అవసరం వచ్చినా, (గ్రైడెన్స్ కోసం) తప్పకుండా గరివిడి సంఘ నాయకులును, మరియు లిఫ్టింగ్ హ్యాండ్ సభ్యులును సంప్రదించాల్సిందిగా సూచించడమైనది.

మరొక్కసారి ఈ ఐదో ఈవెంట్ కి ఆర్థికంగా సహకరించిన, మన గ్రూప్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇంతటితో మన ఐదవ ఈవెంట్ ముగించడమైనది అని శ్రీమతి పట్నాయకుని సంజుక్త ప్రసాద్ తెలిపారు.



# ఆలంబన క్షేత్రం

## డా. కనకరాజు వారి విరాళాలు – మే 2023








I) 2023 వ సంవత్సరంలో నిర్వహించిన 10 వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలలో తమ ప్రతిభతో, తెలివితేటలతో 90%కి మించిన మార్కులతో ఉత్తీర్ణులైన శ్రీకాకుళం మరియు పార్వతీ పురం లకు చెందిన విద్యార్ధులకు డా. అరికతోట కనకరాజు మరియు ఎ.జి .కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ నైరా గారు ఒక్కొక్కరికి 1000 రూ.లు చెప్పున 12000 రూ.లు. పంపిణీ చేశారు. వారందరికీ ఫోన్ పే ద్వారా డబ్బు పంపించారు. ఇంటర్ విద్యార్ధులు: 1. నర్సీపురం శిరీష, 2. మక్కువ మేఘన, 3. బాసురు రాహన్, 4. బాట్లంకి సాధన, 5. దామోదరపాత్రుని లక్ష్మీసంపత్. 10 వతరగతి విద్యార్ధులు: 1. శివం వెంకటేష్ ప్రసన్న, 2. చౌదరి ప్రణీత, 3. డబ్బీరు హర్షవర్ధన్, 4. కస్పా జాగృతి, 5. వీనమ్ హర్షవర్ధన్, 6. పక్కి సాయి ప్రసన్న, 7. మూటు మహాపాత్రో (జిల్లాలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు).

II) డా. ఆరికతోట కనకరాజు గారి ఆధ్వర్యంలో ఈరోజు 17-5-2023 నాడు శ్రీకాకుళం పట్టణంలోని ఏడు రోడ్ల కూడలిలో చల్లని మజ్జిగ పంపిణీ శిబిరం ఏర్పాటు చేసి, అందరికి చల్లనిమజ్జిగ పంపిణీచేశారు. ఎండలు, వేడి ఎక్కువగా ఉన్న ఈ రోజులలో ఇలాటి కార్యక్రమం ఏర్పాటుచేయడం పై పట్టణ ప్రజలందరూ సంతోషం వ్యక్తంచేసి శ్రీ కనకరాజుగారికి ధన్యవాదాలు తెలియజేశారు.

III) సత్యసాయి విగ్రహ ప్రతిష్ట ఇనపెద్దమందిరం,శ్రీకాకుళం: సత్యరాం బగవాన్ విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీకాకుళంలోని శ్రీ సత్యసాయి పెద్దమందిరంలోని డా. అరికతోట కనకరాజు మరియు ఉమా, రిటైర్డ్ ప్రొఫెసర్, నైరా రూ. 10000 చెల్లించారు. అలాగే సాయిబాలవికాస్ విద్యార్ధుల ఖర్చుల నిమిత్తం రూ. 2000 చెల్లించారు. వేసవి తరగతులు నిర్వహించారు.


100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939


## కీ. శే. ఏవిజె సంస్మరణ – మజ్జిగ పంపిణీ



కీ. శే. ఏవి జగన్నాదరావు పట్నాయక్ జ్ఞాపకార్థం వారి వర్ధంతి, మే 22, సందర్భంగా విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం, మాధవధార బస్టాండ్ ప్రక్కన నిర్వహించిన చల్లని మజ్జిగ పంపిణీ కి అపూర్వ స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గౌ డి వి కృష్ణారావు హాజరై, కీ శే ఏవిజె గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ ఏవిజె గారి ఆశయాలను, మనమంతా కలిసి సాధిద్దాం, పయనిద్దాం అంటూ, జగన్నాధరావు పట్నాయక్ గారి సేవలను కొనియాడారు.

ఇతర అతిధులు టెక్కలి శిష్టకరణ సంఘం నాయకులు శ్రీ వివిఎస్ఆర్ఎన్ ప్రసాద్, శ్రీమతి వాసంతి, కంచరపాలెం సంఘం నుంచి శ్రీమతి కూరాడ పావని, సర్వ శ్రీ సదాశివుని బాబూరావు, వి.తి.బి.పట్నాయక్, పి.ఎన్. మూర్తి పట్నాయక్, బలివాడ హరిబాబు, బలివాడ శ్రీరామమూర్తి, కోడూరి రామకృష్ణ గారు, బాసూరి శ్రీనివాస్, శ్రీమతి వప్పంగి రమామని, శ్రీధర్, కోడూరి హర్ష, గణేష్ తదితరులు హాజరై, మజ్జిగ పంపిణి కార్యక్రమం విజయవంతం చేసారు.

## సంతాప సభ లో దుప్పట్ల పంపిణీ



ప్రజా సేవలు చేసే నాయకులను కోల్పో వడం బాధాకరమని ఇంటక్ జాతీయ కార్యదర్శి  శ్రీ మంత్రి రాజశేఖర్ అన్నారు. కీ.శే. వక్కి దివాకర్ సంతాప సభ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిష్టకరణం సామాజిక వర్గానికి అండగా నిలిచే దివాకర్ మృతి తీరని లోటు అన్నారు. దివాకర్ ఆశయాలు సాధన కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేసారు.

కుర్మాన్నపాలెం శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు సర్వ శ్రీ వీ ఎస్ వీ ఎన్ గోపాల్,  డీ సత్యారావు, ప్రతినిధులు ఉర్లం ప్రసాద్, శ్రీనివాస పట్నాయక్, డబ్బీరు గురునాధరావు, బాసంగి తిరుపతి రావు, కంటి మహంతి చంద్రమోహన్, ఎస్ వెంకట లక్ష్మి, ఎమ్ పీ సాయికృష్ణ, బలివాడ బుచ్చిబాబు, కృష్ణా రావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బలివాడ రామారావు పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చే కుట్టుమిషన్ విరాళం



విజయవాడ లోని కీ.శే. బలివాడ రామారావు పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా అందజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా, విజయవాడలో శ్రీ సరస్వతి ప్లాజాలో ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ చేతులు మీదుగా కోటేశ్వరమ్మ అనే మహిళకు కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గౌతమ్ స్కూల్ అధినేత నల్లారి సూర్యారావు, లైన్స్ క్లబ్ సెక్రటరీ రాజగిరి సోమేశ్వరావు, ట్రస్ట్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న పట్నాయక్ ను అభినందించారు.

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ



## కాయస్థ మహాసభ అధ్యక్షులతో ఏ.ఐ.ఎస్ .కె.ఏ బృంద భేటీ

1. అంతర్జాతీయ కాయస్థ మహాసభ ప్రెసిడెంట్ మరియూ మాజీ పార్లమెంటరీ మెంబెర్ మాన్యవి శ్రీ ఆర్. కే. సిన్హా మాజీ కేంద్ర హోమ్ మంత్రి మరియు అఖిలభారత కాయస్థ మహాసభ అధ్యక్షులు మాన్యవి శ్రీ సుభోదకాంత్ సహయ్ గార్లని జూబ్లీహిల్స్ లో రాడిసన్ బ్లు హోటల్ లో సత్కారిస్తూ కాయస్థ కన్వీనర్ & AISKA అధ్యక్షులు శ్రీ డి.వి. కృష్ణారావు శిష్టికరణం మరియు SWA టీం సర్వ శ్రీ డి. వి. రమణమూర్తి వైస్ ప్రెసిడెంట్, బర్లి విజయకుమార్ జనరల్ సెక్రటరీ, పి. తిరుపతి రావు లీగల్ అడ్వైసర్. OBC గురించి చర్చిస్తూ సోషల్ జస్టిస్ మినిస్టర్ దగ్గర రిపోర్ట్ పరిశీలలించేలా భరోసా ఇచ్చారు.
2. అనంతరం అందరూ ఉప్పుగూడ, హైదరాబాద్ లో వున్నా పురాతన నిర్మాణమైన , మన కుల దైవం శ్రీ చిత్రగుప్త మహారాజ్ ధైవాలయం ఆశీర్వచనములతో శోభాయామాణంగా పల్లకి ఊరేగింపు లో పాల్గొనడం జరిగింది. SWA జాయింట్ సెక్రటరీ మంత్రి నర్సింరావు ఆర్గనైసింగ్ సెక్రటరి డి. నరేష్ పట్నాయక్, లేఖ - ఈ మాగజైన్ ఫౌండర్ శేఖరమంత్రి నరహరి నాథ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "కుటుంబ సంబంధాలు" అంశంపై కవి సమ్మేళనం



నవభారత్ నిర్మాణ సంఘం, హైదరాబాద్ మరియు సాహితీ గోదావరి, రామచంద్రాపురం వారి సంయుక్త నిర్వహణలో తేది. 15.05.2023 నాడు సికింద్రాబాద్ లోని జైన్ వేదికగా "కుటుంబ సంబంధాలు" అంశంపై కవి సమ్మేళనం మరియు కార్యశాల జరుగగా పాల్గొన్న శరత్కవి (డబ్బీరు వెంకట రమణమూర్తి). ప్రముఖ కవుల, సినీ ప్రముఖులచే సన్మాన పురస్కారాలు.







# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్ కు ఓబిసి కోసం వినతిపత్రం



గౌరవ యన్.సి.బి.సి (National Commission for Backward Classes) ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం గారు శిష్ట కరణాలను, కళింగ కోమట్లను కేంద్ర ఓ బి సి జాబితాలో చేర్పిస్తాననీ, దీనిపై చర్యలు తీసుకుంటున్నామని స్పష్టమయిన హామీ ఇచ్చారు. 2-5-2023 నాడు జాతీయ బి సి సంఘాల ఆధ్వర్యంలో కాన్స్టిట్యూషన్ క్లబ్బులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శిష్టకరణం, కళింగ కోమట్ల సామాజిక వర్గాలకు సంబంధించి తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయ కార్యదర్శి శ్రీ నౌపడా సత్యనారాయణ, గౌరవ ఛైర్మన్ హన్సరాజ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.

గతంలో అనేకసార్లు అటు యన్.సి.బి.సి వారికి, అలాగే సోషల్, జస్టిస్ ఎంపవర్మెంట్ మంత్రిత్వ శాఖ వారికి, గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి కూడా గౌరవ శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, యన్ సి బి సి ఆధ్వర్యంలో జరిగిన హియరింగ్ కు కూడా హాజరు కావడం జరిగిందని, పై రెండు సామాజికవర్గాలను కేంద్ర ఓ బి సి జాబితాలో చేర్చుతామని అప్పటి ఛైర్మన్ ఎంపి రామ్మోహన్ నాయుడు గారికి చెప్పారని శ్రీ హన్సరాజ్ గంగారాంగారికి శ్రీ సత్యనారాయణగారు వివరించడం జరిగింది. దీనికి ఛైర్మన్ సానుకూలం గా స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కుర్మన్నపాలెం సంఘం చే కృష్ణ కు ఘన సన్మానం



శిష్టకరణాలు ఐక్యంగా ఉండి పరస్పర సహకారంతో సమస్యలు పరిష్కరింకోవాలని గాజువాక బార్ అసోసియేషన్‌లా కార్యదర్శి బి.వి.ఎం. కృష్ణ సూచించారు. బార్ అసోషియేషన్ కార్యదర్శిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆయనను జిల్లా శిష్టకరణాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కూర్మన్నపాలెం దరి సంతమామిడితోటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సంఘ కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి, ప్రతినిధులు డి. సత్యారావు, గోపాల్, గోపి, గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త పన్ను తగ్గింపు తో హర్షం



జీవీఎంసీ 92 వ వార్డు, ఎస్సీ, బీసీ కాలనీ ప్రజలు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతవరకు జీవీఎంసీ చెత్త పన్ను 120 రూపాయలు విధించారని తెలిపారు. పేదలు ఎక్కువగా ఉండే వార్డులో సమస్యలను బెహరా దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన అధికారులతో మాట్లాడి 60 రూపాయలు చెల్లించే విధంగా ఏర్పాటు చేయడంతో ప్రజలు సత్కార కార్యక్రమం నిర్వహించారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఆంధ్ర రాజకీయాల్లో శిష్టకరణాలు – మే 2023

1. విశాఖపట్నం వాస్తవ్యులు, ప్రముఖశిష్టకరణ యువ రాజకీయవేత్త, జనసేన పార్టీలో స్థానిక నాయకులు, యస్.ఆర్.ఐ.యస్ గ్రూప్ సెక్యూరిటీస్, మేనేజింగు డైరెక్టరు అయిన శ్రీ భోగిల శ్రీనివాస్ పట్నాయక్ గారు జనసేన పార్టీలో కీలకంగా ఉంటూ మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో జి.వి.యమ్.సి 17 వార్డు (యమ్.వి.పి కాలనీ) కార్పొరేటర్ గా వీరి సతీమణి శ్రీమతి భోగిల భానుశ్రీ జనసేన పార్టీ అభ్యర్థినిగా పోటీచేశారు. విజయం వరించకపోయినా మంచి ఓట్లశాతాన్ని సాధించి నాయకుల మెప్పు పొందారు. రాబోవు రోజుల్లో మన శిష్టకరణాలు స్థానికంగా రాజకీయంగా బలం పుంజుకుని ఉన్నతస్థానాల్లోకి వెళతారని వీరు ఆశాభావం వ్యక్తం చేశారు.



2. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన శిష్టకరణాల, నగరాల, విశ్వబ్రాహ్మణ, చాటాడ శ్రీ వైష్ణవ సాధికార సమితి కన్వీనర్లు మరియు సభ్యులతో జరిగిన ప్రమాణ స్వీకారం సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర గారు మరియు శిష్టకరణాల రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా విశ్వ బ్రాహ్మణ సాధికార సభ్యులు శివ కోటి రాజేంద్ర మరియు సాధికార సమితి సభ్యులు.



3. ఆనందపురం మండలం వెల్లంకి గ్రామం లో జరిగిన ఒక కార్యక్రమంలో మన శిష్టకరణ ప్రముఖ రాజకీయ నాయకులు, వెల్లంకి వాస్తవ్యులు, సేవా తత్పరులు అయిన శ్రీ పట్నాయకుని వెంకట వరప్రసాద్ రావు గారిని బిజెపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నూతనంగా బిజెపి కిసాన్ మోర్చ విశాఖ జిల్లా అధ్యక్షులు గా పదవి వచ్చినందుకు శ్రీ ప్రసాద్ ని ఘనంగా సత్కరించడం జరిగిందని, గతంలో ఆనందపురం మండలంలో బిజెపి మండల అధ్యక్షులుగా, కిసాన్ మోర్చా విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ గా, బిజెపి పార్టీకి ఉత్తరాంధ్ర స్థాయిలో సేవలు అందించారని బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ శ్రీ రూపకుల రవి కుమార్ గారు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ ఉప్పాడ అప్పారావుగారు, ఇతర స్థానిక బిజేపినాయకులు అభినందించారు.



4. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో ఆయన ను ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ కలిశారు. ఈ సందర్భంగా శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా రాష్ట్ర బీసీ కమిషన్ సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ అంశం ఎన్.సీ.బీ.సీ వద్ద కీలకదశ లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని తాను కోరిన మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అనూష పట్నాయక్ తెలిపారు.



5. విశాఖపట్నం ఆరిలోవ వాస్తవ్యులు శ్రీ బలివాడ కృష్ణమూర్తి మరియు శ్రీమతి నిర్మల దంపతుల కుమారుడు అయిన శ్రీ బలివాడ రామసంతోష్ గారు ఆంధ్రప్రదేశ్ లో కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ AAP తరపున విశాఖపట్నంలో స్థానిక ఇన్ ఛార్జి గా ఉన్నారు. ప్రతివారం ఆ పార్టీతరపున కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.



6. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావు జన్మదిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, అఖిల భారత శిష్టకరణం సంఘం జాతీయ కార్యదర్శి, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ గౌరవ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు జన్మదిన సందర్భంగా దుస్సాలుతో సన్మానించి మెమొంటో, ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సన్మాన పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలు మహతి ఉమామహేశ్వరరావు వారు చదివి వినిపించారు.



7. విశాఖపట్నం నుంచి శ్రీమతి కూరాడ పావని బి.జె.పి.లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు.



8. బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్రఅధ్యక్షులు శ్రీ గంగుల శ్రీనివాసరావు ను కలిసి శిష్టకరణాలను ఓబిసి కొరకు శ్రీమతి కూరాడ పావని వినతి.



*- సంకలనం : జె.వి.చంద్రబాబు*

## ఓబీసీ కొరకు గౌ. విజయసాయి రెడ్డి కి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ వినతిపత్రం

శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే దిశగా మరొక అడుగు ముందుకు వేసిన రాష్ట్ర శిష్ట కర్ణ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనుష పట్నాయక్:

రాజ్యసభ సభ్యులు గౌ.వి. విజయసాయి రెడ్డి గారిని పట్నాయక్ విశాఖ లో కలిశారు. ఈ సందర్భంగా శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా కేంద్రస్థాయిలో సహకారం అందించాలని ఆయనను కోరారు.

రాష్ట్ర బీసీ కమిషన్ సానుకూలంగా స్పందించి, సెంట్రల్ గవర్నమెంట్ కు మరియు ఎన్సీబీసీ కు శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని రికమెండ్ చేసినట్టు గౌరవ విజయసాయి రెడ్డి గారికి వివరించగా, వచ్చే జూలైలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చేందుకు వీలుగా బిల్లు కు తుదిరూపం వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈలోగా శిష్ట కరణాల ప్రతినిధులు కొందరు ఢిల్లీ కి రావాలని విజయసాయి రెడ్డి గారు తెలిపారు. ఓబీసీ అంశం ఎన్ సీబీసీ వద్ద కీలకదశ లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని ఈ నెల 3న గౌ. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారిని అనూష పట్నాయక్ కోరగా సీఎం కూడా సానుకూలంగా స్పందించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## రాజాం సంఘం –నూతన కార్యవర్గం ఎన్నిక

29-4-2023 నాడు రాజాం ప్రాంతీయ శిష్టికరణ సంఘం వారి సంఘం భవనంలో నూతన కార్యవర్గం ఎన్నిక, ఎన్నికల అధికారిగా శ్రీ బలివాడ వెంకట సూర్యనారాయణ గారు వ్యవహరించగా, సంఘ గౌరవ పెద్దలు సర్వశ్రీ రాజాం అప్పలనర్సయ్య, ఉరిటి వాసుదేవరావు, బలివాడ శ్రీనువాసరావు గార్ల ఆధ్వర్యంలో జయప్రదంగా జరిగింది.

*****

1) గౌరవ అధ్యక్షులు: సర్వశ్రీ పక్కి అప్పలదాస్, వాండ్రంగి నాగభూషణరావు, బలివాడ వెంకట సూర్యనారాయణ, బలివాడ శ్రీనువాసరావు.

2) ప్రత్యేక ఆహ్వానితులు: సర్వశ్రీ రాజాం అప్పలనర్సయ్య, బాసూరు శంకరరావు, ఉరిటి శశిభూషణ రావు, డి. ఆర్. కిషోర్.

3) లీగల్ అడ్వైజర్ లు: సర్వశ్రీ అల్లెన సత్యన్నారాయణ, ఆర్.సి.హెచ్. జయదేవ్, కె. కొండలరావు, డి.జి.పి ప్రసాద్.

4) అమృత కళశం కన్వీనర్: శ్రీ పక్కి నాగేంద్రరావు.

5) అమృత కళశం కో-కన్వీనర్: శ్రీ ఆమిటి శ్రీరాములు.

6) ముఖ్యసలహాదారులు: సర్వశ్రీ ఉరిటి వాసుదేవరావు, వాండ్రంగి గౌరీకుమార్, డి. వి. శ్రీనువాసరావు, పక్కి నర్సింహమూర్తి, అల్లెన జయకుమార్.

7) అధ్యక్షులు: పక్కి వాసు.

8) ఉప అధ్యక్షులు: సర్వశ్రీ వప్పంగి నాగేంద్ర, కళ్లేపల్లి శ్రీనువాసరావు, ఉరిటి జగదీష్, లోచర్ల గణపతి, ఉరిటి జగదీష్ కుమార్.

9) ప్రధాన కార్యదర్శి: శ్రీ కుప్పిలి సాయిరమేష్.

10) కోశాధికారి: శ్రీ బలివాడ నాగేశ్వరరావు.

11) సహాయ కార్యదర్శులు: సర్వశ్రీ ఎ.పి. శ్రీనువాసరావు, కొండవలస మధుసూదనరావు, బాసూరు సురేష్, కె.వి. రమణ మూర్తి.

12) ఆడిట్ కమిటీ: సర్వశ్రీ కూరాడ శివకుమార్, కళ్లేపల్లి రవికుమార్, బలివాడ దుర్గా ప్రసాద్.

13) కౌన్సిల్ సభ్యులు: సర్వశ్రీ కొట్టు శంకరరావు, బలివాడ వేణుగోపాలరావు, బాసూరు నారాయణ రావు, బలివాడ క్రిష్ణ మూర్తి, సదాశివుని రవికుమార్, వాండ్రంగి వెంకటేష్, బుదరాయివలస రామక్రిష్ణ, గార చంద్రమౌళి, ఉరిటి రజనీకాంత్.

****

నూతనకార్యవర్గానికి అభినందనలు తెలియజేద్దాం.

## చదువుల తల్లికి అభినందన ప్రోత్సాహక సత్కారం

తేది 07.05.2023 ఆదివారం నాడు పెందుర్తి శిష్టకరణ సంఘం కార్యవర్గం, ఆ ముందు రోజు విడుదలయిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో, రాష్ట్రంలో ద్వితీయ స్థానం (ఉత్తరాంధ్ర లో ప్రథమ స్థానం) సాధించిన చి. మంత్రి దాక్షాయని సాయి శిర్షికకి ఘన సత్కారం అందించింది.

ఉదయం 9 గంటలకి, గోపాలపట్నం దరి నాయుడు తోటలో ఉంటున్న సాయి శిర్షిక స్వగృహానికి వెళ్లి, శ్రీ మంత్రి కిరణ్ దంపతుల ముద్దుల తనయ చి.సాయి శిర్షికకి మిఠాయి తినిపెట్టి దుశ్శాలువులతో సత్కరించారు. మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని, శిష్టకరణ సమాజానికే వన్నె తెచ్చే శిర్షికకి ఆశీర్వదిస్తూ, ప్రోత్సహిస్తూ పెందుర్తి శిష్టకరణ సంఘ నేతలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర కాయస్త సంఘం అధ్యక్షులు, శిష్టకరణ ఓబీసీ కొ కన్వీనర్, రైల్వే యూనియన్ నాయకులు, పెందుర్తి శిష్టకరణ సంఘం ప్రధానకార్యదర్శి బి అర్ ఏం పాత్రో, రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు డబ్బీరు వెంకటరావు, పెందుర్తి శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు దుగ్గివలస చంద్ర మౌళి, జాయింట్ సెక్రటరీ మంత్రి రవి, జాయింట్ సెక్రెటరీ బెహరా కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయతి మన్మధరావు, జాయింట్ సెక్రటరీ కుప్పిలి ఈశ్వరరావు, పీవీఎస్ రామారావు, యూత్ ప్రెసిడెంట్ పక్కి హరీష్



పట్నాయక్, జాయింట్ సెక్రటరీ సత్యప్రసాద్, జాయింట్ సెక్రటరీ మానాపురం శ్రీనివాస్ పట్నాయక్, ఊటపల్లి గోవింద్ తదితరులు నాయకులు హాజరై చి. సాయి శిర్షికకు అభినందనలు తెలియజేశారు.

## మన ప్రాంత విద్యార్థులకు అధ్భుత అవకాశం

ఉచిత ఆహారం, ఉచిత వసతి, ఉచిత ట్యూషన్ ఫీజు... సమర్థులైన ఫ్యాకల్టీ తో, ఒక ఉన్నత ఆశయం తో, లెజెండరీ పర్సనాలిటీ శ్రీ బెహరా భాస్కరరావు గారు చైర్మన్ గా, బెహరా విజయ గారు ఎండీ నిర్వహణ లో నడుపుతున్న విద్యాసంస్థ... మన ప్రాంత 10-12 తరగతుల విద్యార్థులకు అధ్భుతమైన అవకాశం... సమాచారానికి కరపత్రం లో ఫోన్ నంబర్స్ కి కాంటాక్ట్ చెయ్యండి.






# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు అభినందన

శిష్టకరణం ఫౌండేషన్ వారి ఆహ్వానం మేరకు సుదూర ప్రాంతాల నుండి, విచ్చేసి ఉత్తరాంధ్రలో ఉన్న



ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచిన మన చిన్నారులను అభినందించడానికి, ఆశీర్వదించడానికి, విచ్చేసిన గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీ సదాశివుని కృష్ణ, శ్రీ ఉరిటి అప్పారావు ప్రముఖ జర్నలిస్టు రాష్ట్ర నాయకులు శ్రీ పోతుమహంతి నారాయణ, శ్రీ రఘు రావడం, వారు విలువైన సమయాన్ని విద్యార్థులతో గడపడం, విద్యార్థులను .సన్మానించడం జరిగింది.



## చదవడమంటే మాకిష్టం కార్యక్రమం

వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులమంతా చరవాణి ద్వారా విద్యార్థులకు చదవడమంటే మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొత్తవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మే 1 నుండి, జూన్ 10 వరకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో రాజాం నగర పంచాయతీ పరిధిలో గల కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు, కొత్తవలసతోపాటు మారేడుబాక, గోపాలపురం విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామవాసులకు ఈ కార్యక్రమం గూర్చి అవగాహన కల్గించారు.

వీ లవ్ రీడింగ్ కార్యక్రమం పరిశీలన: ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు విద్యార్థుల ఇళ్ళకు వెళ్ళి పరిశీలించారు. విద్యార్థుల స్వీయరచన, నైపుణ్యం, సృజనాత్మకతల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. మరింత మెరుగుదలకు తగు సూచనలు చేసారు.





## మదనపల్లె కరుణీగర్ సంఘం చే సన్మానం



మదనపల్లె కరునీగర్ సంఘం వారు 07 -05-2023 వ తేదీ ఆదివారం సర్వసభ్య సమావేశం కార్యదర్శి కరణం జనార్దన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా కరుణీగర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు కరణం నిరంజన్ బాబు, విశిష్ట అతిథిగా అవిలాల శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణం నిరంజన్ బాబు మాట్లాడుతూ కరణం శిష్ట కరణం ఒక్కటేనని అందరూ ఐక్యతగా ముందుకు సాగాలని మన కులం బలోపేతం చేసే దిశగా ప్రయాణం సాగించాలని తెలిపారు. ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ మదనపల్లె కరణం సంఘం స్వర్గీయ బాలసుబ్రహ్మణ్యం గారి నేతృత్వంలో స్థాపించబడి ఇంతటి స్థాయికి చేరుకోవడం ఆయన చేసిన సేవలే అని కొనియాడారు. అలాగే ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరణం నిరంజన్ బాబు, అవిలాల శ్రీధర్ ను ఘనంగా సత్కరించారు.

## జలుమూరు లో అమ్మవారి సంబరాలు

2023-5-10బుధవారం నాడు అమ్మవారి సంబరాలకు హాజర అయిన మన శిష్టకరణాలకు శుభాకాంక్షలు.

తెలుగు రాష్ట్రాలలో మన శిష్టకరణ పూర్వీకుల పుట్టినిల్లు అయిన శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని జలుమూరు పట్టణంలో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి సంబరాలు ఘనంగా జరిగాయి. మన శిష్టకరణాలెందరో సుదూరప్రాంతాలనుండి వచ్చి అమ్మవారి సంబరాలలో పాల్గొని ఆశీస్సులు అందుకొన్నారు. మా తాతగారు టెక్కలి పట్టణప్రముఖులు అయిన కీశే డబ్బీరు నరసింహమూర్తి పట్నాయక్ గారు వారి పితామహుల స్వస్థలం జలుమూరే. వారు తర్లాకోట రాజాస్థానంలో మంత్రివర్యులుగా సేవలందించినట్లు మా తాతగారు చెప్పేవారు. వారికి జలుమూరు గ్రామంలో ఆ కాలంలోనే ఎక్కువ విస్తీర్ణంలో వ్యవసాయభూములుండేవని. అవి రైతులకు అప్పగించి వారిచ్చే కౌలు వాటాను స్వీకరించేవారని కూడా తెలిపారు. కాలక్రమేణా ఆ భూములను రైతులకే ధారాదత్తంచేయడం జరిగిందని, ఉద్యోగరీత్యా వేరువేరు ప్రదేశాలకు వెళ్ళడం వలన జలుమూరు రావడం జరగలేదని తెలిపారు.

అటువంటి మన శిష్టకరణాల జన్మస్థానం జలుమూరు. ఇక్కడినుండే మొట్టమొదటి అఖండభారత శిష్టకరణసంఘం ఏర్పడి సేవలందించిందని బరంపురంనుండి వెలువడిన బంధుసేవ పత్రికలో తెలపడం జరిగినది. ఇపుడు ఆలిండియా శిష్టకరణసంఘం (117/1988) నాయకులైనశ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు శిష్టకరణం వారు మరియు బృందం ఈ సంబరాలకు హాజరవడం ముదావహం. అభినందనీయం.

అంతటిఘన చరిత్రగల జలుమూరు లోని అమ్మవారి సంబరాలకు హాజరవుతున్న శిష్టకరణబంధువులకు అభినందనలు తెలియ జేసుకుంటున్నాను. మన పూర్వీకులు దైవభక్తి పరాయణులు, భూరి విరాళ దాతలైనందున మన శిష్టకరణాలపై అమ్మవారి కృప



ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను.

*- సదాశివుని లక్ష్మణరావు*

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## సీతమ్మధార శిష్టకరణం సంఘం—కొలువుదీరిన కొత్త కమిటీ

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శ్రీ తుంబలి ప్రసాదరావు గారి స్వగృహంలో సంఘం నూతన కార్యవర్గ ప్రథమ సమావేశం అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ గారి అధ్యక్షతన జరిగింది.

తీర్మానాలు:

తొలుత దివంగత శిష్టకరణ బంధువు బీసీ కమీషన్ సభ్యులు కీ.శే. పక్కి దివాకర్ గారి ఆకస్మిక అంతర్ధానానికి చింతిస్తూ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సమావేశం తీర్మానం ఆమోదించింది.

* సంఘానికి అనుబంధంగా గౌరవ సీనియర్ల సేవలు ఉపయోగించుకొనేలా సలహా మండలిని ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానం ఆమోదిందించిది.

* సంఘం వ్యవస్థాపక సభ్యుల విశిష్ట సేవలను కొనియాడుతూ వారిని శాస్వత కార్యవర్గ సభ్యులుగా గుర్తిస్తూ తీర్మానం ఆమోదించింది.

* సంఘ కార్యవర్గమంతా సమిష్టిగా కృషి చేస్తూ అర్థవంతమైన సేవలతో సమాజంలో గొప్ప గుర్తింపు పొందే స్థాయిలో ముందుకు వెళ్ళాలని అసోసియేట్ అద్యక్షులు శ్రీ గుమ్మ గాంధీ కృష్ణ గారి సూచనలను తీర్మానంగా ఆమోదించింది.

* కార్యవర్గానికి మాత్రమే ఉపయోగించే SSK Executive Body లో కేవలం సమాచారం తప్ప ఎటువంటి ఇతర మెసేజీలనూ పెట్టవద్దని సమావేశం అర్థించింది.



## అమ్మవారి విగ్రహ దాతలు



ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ పట్టణంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పైళ్ళమ్మ అమ్మవారి విగ్రహం చేయించిన దాతలు:

స్వర్గీయ జన్నుమహంతి భుజంగరావుగారి దంపతుల జ్ఞాపకార్ధం శ్రీ బట్లంకి సురేష్ బహుదూర్; స్వర్గీయ శ్రీమతి బట్లంకి ఉమగారి జ్ఞాపకార్ధం వారి కుమారులు శ్రీ బట్లంకి వీరేదేవ్ మరియు శ్రీ బట్లంకి సత్యదేవ్ .

దైవభక్తిపరాయణులై ఆధ్యాత్మిక కార్యక్రమానికి తమ వంతు సాయంచేసిన మన శిష్టకరణ దాతలకు అభినందనలు తెలియజేద్దాం.

## జాతీయ స్థాయి నాటిక ల పోటీలు

ప్రముఖ రంగస్థల నటుడు మానాపురం సత్యనారాయణ ఆద్వర్యంలో ఏప్రిల్ 7,8,9 తేదీలలో పాలకొల్లు కళా పరిషత్ ఆద్వర్యంలో మూడు రోజులు పాటు జాతీయ స్థాయి నాటిక ల పోటీలు అత్యంత వైభవంగా జరిగాయి. నాటిక పోటీల బహుమతీ ప్రధానోత్సవ సభలో పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామా నాయుడు ను సత్కరించారు.



## తుని సంఘ సమావేశం

తుని పాయకరావుపేట శిష్టకరణ సంఘం సమావేశం ముఖ్య అతిధి శ్రీ అక్కుమహంతి రాజా ఆధ్వర్యంలోజరిగింది. సభ్యులు సర్వశ్రీ శ్రీనివాస్ మహంతి, శ్రీనివాస్ సంఘ పట్నాయక్, వివేక్ పట్నాయక్, రవి మహంతి, భూపాల్ పట్నాయక్, లచ్చ బాబు ,రాంప్రసాద్, నిర్గుణ ఆనంద్ , నాగుసమావేశంలో పాల్గొన్నారు.



## ఏ.పి బి.జె.పి అధ్య క్షుని కి ఓబిసి కై వినతిపత్రం

విశాఖపట్నంలో బిజేపీ రాష్ట్రఅధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారిని ని బిజేపి ఓబిసిమోర్చా రాష్ట్రఅధ్యక్షులు శ్రీ గంగుల శ్రీనివాసరావు గారి సమక్షంలో కలిసి శిష్టకరణాలను ఓబీసిలో చేర్పించవలసినదిగా వినతిపత్రాన్ని అందజేసిన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం (63/1979) అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు , శ్రీమతి కూరాడ పావని ,శ్రీ సన్మూర్తి .త

ఓబీసీ సాధన శిష్టకరణాల దీర్ఘకాలిక పెండింగ్ సమస్య అని ఈ విషయాన్ని తాను ఎప్పుడో గుర్తించినట్టు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు పేర్కొన్నారు. త్వరలో ఓబీసీ చైర్మన్ రాష్ట్రాన్ని సందర్శించిన సందర్భంలో ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, ఈమేరకు రాష్ట్ర శిష్టకరణ సంఘ నాయ కులకు హామీ ఇచ్చారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడ్డ శిష్టకరణ కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రాన్ని స్వీ కరించారు.




# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## 94.3 మై ఎఫ్ఎమ్ లో మిస్ కర్ణిక ఇంటర్వ్యూ

దుర్గాప్రసాద్ పట్నాయక్, సుజాత దంపతుల కుమార్తె కర్ణికా పట్నాయక్ ను 94.3 మై ఎఫ్ఎం ఇంటర్వ్యూకు ఆహ్వానితులుగా "భాషయేన్ అనెక్ సంగీత్ ఏక్" అనే అంశంపై తన అభిప్రాయాలను తెలియజేజేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీవీ 27 ఛానెల్ లో ప్రదర్శన ఇచ్చే అవకాశం కూడా ఆమెకు లభించింది.

కర్ణిక అద్భుతమైన ప్రతిభను అభినందిస్తూ, "లేఖ" భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలుపుతుంది.






## టీబీఎస్ రాయ్ పూర్ లో సమ్మర్ క్యాంప్






రాయ్ పూర్ లోని తిలక్ భారతి పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ఘనంగా ముగిసింది. టీబీఎస్ సమ్మర్ క్యాంప్ 2023 ఏప్రిల్ 20 నుంచి మే 20 వరకు జరిగింది. సమ్మర్ క్యాంప్ సందర్భంగా రాయ్ పూర్ మూలల నుంచి విద్యార్థులు తిలక్ భారతి పాఠశాలకు చేరుకున్నారు. కరాటే, తైక్వాండో, యోగా చేస్తూ ఆనందించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ క్లాసుల సమయంలో బీట్స్ తో డ్యాన్స్ చేశారు, రంగులతో ఆస్వాదించారు. మ్యూజిక్ క్లాసుల్లో ట్యూన్లతో ఎంజాయ్ చేయడం, కమ్యూనికేషన్ స్కిల్స్ క్లాసుల్లో సరదాగా నేర్చుకోవడం వినూత్నంగా ఉండేది. పిల్లల్లో ఆధ్యాత్మిక ప్రవృత్తులను, నైతిక విలువలను పెంపొందించడానికి భగవద్గీత తరగతులు నిర్వహించారు. తమ చిన్న చేతులతో ఆడుకోవడానికి మట్టి అచ్చులు కూడా పిల్లలను ఉత్సాహపరిచాయి.

దీనికి సంబంధించిన కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి !

చిత్రాల ద్వారా ఆనందించండి !





## ఉపాధ్యాయుల ఓరియంటేషన్ కార్యక్రమం

సెయింట్ జేవియర్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో శ్రీ బి.రమేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ ఓరియెంటేషన్ కార్యక్రమం. 2023 మే 4, 5 తేదీల్లో బిలాస్పూర్. ప్రిన్సిపాల్ శ్రీమతి సుప్రియా ఎపి ఆధ్వర్యంలో ఉత్సాహవంతులైన ఉపాధ్యాయులు కోర్సుకు హాజరై కలివిడిగా పాల్గొన్నారు.






# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

## ఒరిస్సా క్రికెట్ అకాడమీ సాంకేతిక సంచాలకుడి గా ఉరిటి వెంకట్రామ్ నియామకం


మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ క్రీడాకారులు శ్రీ ఉరిటి వెంకట్రామ్ (66 సంవత్సరాలు ) గారు ఒరిస్సా క్రికెట్ అకాడమీ కి సాంకేతిక సంచాలకుడి గా క్రికెట్ సలహా సంఘం ఎన్నిక చేసిందని, క్రికెట్ అకాడమి ఒక ప్రకటనలో తెలియపరిచింది.

వెంకట్రామ్ గారు ఆఫ్ స్పిన్నర్ గాను లోయర్ ఆర్డర్ బ్యాట్స్మన్ గా విశిష్ట సేవలందించారు. 71 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి 222 వికెట్స్ సాధించారు. అందులో 13 సార్లు 5 వికెట్లు , ఒకసారి 10 వికెట్లు ఘనత సాధించారు . బీహార్ రంజీ జట్టుకి ఆరుసంవత్సరాలు కెప్టెన్ గా వ్యవహరించారు.

క్రికెటర్ గా రిటైర్ అయ్యాక, బీసీసీఐ లెవెల్ 3 కోచ్ గా పనిచేసారు.జార్ఖండ్ , త్రిపుర , అస్సాం సీనియర్స్ , ఉత్తరాఖండ్ అండర్ 23 జట్లకు ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారు. నేషనల్ క్రికెట్ అకాడమీ లో శిక్షకుడిగా, క్రీడా విద్యావేత్తగా ఐదు సంవత్సరాలు వ్యవహరించారు. అస్సాం క్రికెట్ అకాడమి సంచాలకుడి గా కూడా సేవలందించారు.

ఒరిస్సా క్రికెట్ అకాడమీ, విజన్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి క్రికెట్ అకాడమీ ల ద్వారా రాష్ట్రమంతటా యువకుల్లో ఉన్న ప్రతిభకు సాన పెట్టాలి అని ప్రణాళిక రచించింది . ఈ ప్రణాళిక సక్రమ అమలుకు,ఈ రంగం లో నిష్ణాతులైన శ్రీ వెంకట్రామ్ గారిపై ఏంతో నమ్మకం ఉంచింది .

వారు ఈ రంగంలో అద్భుత విజయం సాధించాలని లేఖ ఆశిస్తోంది.




## ఒడిషా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ లో కీలకపాత్ర - రిటైర్డు ఛీఫ్ సెక్రటరీ శ్రీ బిజయ్ కుమార్ పట్నాయక్



ఒడిషా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ లో కీలకపాత్ర పోషించనున్న రిటైర్డు ఛీఫ్ సెక్రటరీ శ్రీ బిజయ్ కుమార్ పట్నాయక్ (మన పట్నాయక్ లే

1976 కేడర్ ఐయేయస్ , 2004-2010 వరకు ఒడిషా ముఖ్యమంత్రి పెర్సనల్ సెక్రటరీగా, 2010-2013 వరకు ఛీఫ్ సెక్రటరీగా, రిటైరయినతరవాత 2013-14 వరకు ఒడిషా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఛైర్మన్ గా, 2015-2017 వరకు వేదాంతా యూనివర్సిటీ ప్రాజక్టు అధ్యక్షులుగాపనిచేసిన మన జాతిరత్నం శ్రీ బిజయ్ కుమార్ పట్నాయక్ గారు. ఈయన ఫిబ్రవరి 2023 నెలలో ఢిల్లీవెళ్ళి ఏ ఐ సి సి కార్యాలయంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు..రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించడానికి నిర్ణయించుకున్నారు. వీరికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు అప్పజెప్పడానికి సిద్ధమవుతున్నారు. వీరికి అభినందనలు

# సౌభ్రాతృత్వ పుట — ఏ ఐ పి ఎస్ కే ఏ

## వాట్సప్ యాక్టివిటీస్ ద్వారా ఏఐపీఎస్ కేఏ 'కళాతోరణం' లో 'నాట్య మయూరి' శాస్త్రీయ నృత్య పోటీలు





అఖిల ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ జరుపనున్న "నాట్య మయూరి" సాంప్రదాయ నృత్య [క్లాసికల్ డాన్స్] పోటీలు మూడు ఆదివారాలు అనగా 04.6.2023, 11.6.2023 మరియు 18.6.2023 వ తేదీలలో జరుగును. ఈ పోటీలకు 05 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలలోనున్న శిష్ట కరణ బాల బాలికలే అర్హులు. మీ పిల్లలే కాక, మీ బంధువుల పిల్లలను కూడా ఈ పోటీలలో చేర్పించండి.

పోటీ నియమావళి:

(1) మీరు వాట్సాప్ ద్వారా మీ పిల్లల డాన్స్ వీడియోలు క్రింద నీయబడిన కళాతోరణం గ్రూపు లింక్ నొక్కి ఆ గ్రూప్లో చేరి, మీ పిల్లల వీడియోలు పంపించండి. వాట్సాప్ నిడివి 2.5 నిముషాలు మాత్రమే. మీరు "టెలిగ్రామ్" యాప్ డౌన్లోడ్ చేసుకొంటే మీకు ఎక్కువ సమయం లభిస్తుంది. (2) పోటీదారులు బేగ్రౌండ్ దృశ్యాలు, సీన్లు మరియు మ్యూజిక్ పరికారులు ఉపయోగించు కోవచ్చును. (3) పోటీదారులు సందర్భానికి తగిన వేషధారణ,మేకప్ చేసుకోవచ్చును. (4) నృత్యం అయిదు నిముషములకు మించరాదు. (5)మీ వీడియోలు ఆదివారం ఉదయం 10.00 గంటల సరికి మా వద్దకు చేరాలి. (6) మీ వీడియోలు ముందుగా తయారు చేసి ఉంచుకోండి. (7) మీ వీడియో క్రింద పోటీదారుని ఇంటిపేరుతో సహా పేరు తండ్రి పేరు పుట్టిన తేదీ ఊరు పేరు మొబైల్ నెంబరు రాయండి. పోటీదారుల ఆదరికార్డ కాపీ గాని డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కపి గాని పంపించవలెను.మీ వీడియోలు ఆదివారం ఉదయంంం.ంం గంటల సరికి మా వద్దకు చేరాలి. (8) మీ వీడియోలు ముందుగా తయారు చేసి ఉంచుకోండి (9) మీ వీడియో క్రింద పోటీదారుని ఇంటి పేరుతో సహా, తండ్రి పేరు, పుట్టిన తేదీ, ఊరు పేరు, మొబైల్ నెంబరు రాయండి. పోటీదారుల ఆధార్ కార్డ కాపీ గాని డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కాపీ గాని పంపించవలెను. (10) "టెలిగ్రామ్" యాప్ ద్వారా వస్తే పోటీదారుల మా సమన్వయకర్త (కోఆర్డినేటర్) శ్రీమతి బెహెరా రశ్మీ పట్నాయక్ గారి తో సంప్రదయించ వలెను. ఆమె మొబైల్ నెంబరు: 9550912614.

https://chat.whatsapp.com/GujY0YIAAtl8bO4Lx6OoZu


ప్రకటన

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ మరో ప్రభంజనం. పిల్లలకు వేసవి సెలవు వచ్చాయి. ఈ సెలవుల్లో మీ పిల్లలకు మరియు మీ బంధువుల పిల్లలకు "నాట్య మయూరి" శాస్త్రీయ నృత్యం (క్లాసికల్ డాన్స్) పోటీలలో పాల్గొనమని చెప్పండి. ప్రతి ఆదివారం మీరు మీ పిల్లల వీడియోలు వాట్సాప్ ద్వారా మాకు పంపించండి. మూడవ ఆదివారం ఫైనల్స్. అమ్మాయిలు,అబ్బాయిల వయసు 12 సం||లకు మించరాదు. వీడియో క్రింద పోటీదారుని పేరు (ఇంటి పేరుతో సహా) తండ్రి పేరు, వయసు, చిరునామా, మొబైల్ నెంబరు మొదలగు వివరాలు ఇవ్వవలెను. ఆధార్ కార్డ్ పంపుట అనివార్యం. సంప్రదాయించు మొబైల్ నెంబరు: శ్రీమతి బి.రష్మి పట్నాయక్, సంధాన కర్త [కోఆర్డినేటర్] మొబైల్ నెంబరు: 9550912614

అ. భా. ప్ర.శి.అ.
AIPSKA
-<<<<<<>>>>>-

# కలం స్నేహితులు

## కలం స్నేహితుల అడ్మిన్స్ కలయిక



కలం స్నేహితులు బృందంలోని ఆరుగురు అడ్మిన్ లు 11-5-2023 రాత్రి వేడుకగా జరిగిన డా. గోవిందరావు సోదరుని కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరయి కొత్త దంపతులకు దీవెనలందజేశారు.

హాజరయిన అడ్మిన్లు శ్రీ బలివాడ సత్యారావు, డా.డబ్బీరు గోవిందరావు, శ్రీ కరకవలస గౌరీప్రసాద్, శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు, శ్రీ బలివాడ హరిబాబు మరియు శ్రీ సదాశివుని లక్ష్మణరావు)

మరో ఇద్దరు అడ్మిన్లు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ మరియు శ్రీ జేవి చంద్రబాబు లు రాలేకపోయారు.

## ఆచార్య చందు సుబ్బారావు సాహిత్య పురస్కారం



18-5-2023న "ఆచార్య చందు సుబ్బారావు సాహిత్య పురస్కారం" డాక్టర్ డి వి సూర్యారావు స్వీకరించిన కార్యక్రమంలో శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడారు. చిత్రంలో జ్ఞాపికను ఆచార్య కెవి చలం గారి నుండి స్వీకరిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్.

## రచయితల మధ్య సత్కారం

సహృదయసాహితి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో 17-5-23న జరిగిన ప్రముఖ రచయిత శ్రీ సలీం గారి నవల "రెండు ఆకాశాలమధ్య" పుస్తక పరిచయ సభలో రచయితల మధ్య సత్కారం అందుకుంటున్న కలం స్నేహితులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్.



## తుంబలి శివాజీ పేజీ రూపకల్పన



కలంస్నేహితులు మరియు అడ్మిన్ వారికి నా హృదయపూర్వక నమస్కారములు.

గతంలో నేనువ్రాసిన కవితలకు మా అన్నయ్య గారి అబ్బాయి చిరంజీవి తుంబలి శివాజీ (ప్రముఖ చిత్రకారుడు రచయిత) అభిమానంతో పై విధంగా డిజైన్ చేసాడు. మీ అందరు అభిమానించి ఆదరిస్తారని మీ ముందు ఉంచుతున్నాను. హృదయపూర్వక నమస్కారములు.

*టి. పి. ఆర్. పట్నాయక్, సిమిలీగుడ*

## చిత్ర కవితలు





మన గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. రాత్రి 8 గం:లకు ముగించబడుతుంది. ఈలోగా సభ్య కవులు చిత్రాన్ని చూసి మంచి కవితలు రాసి పంపించగలరు. 10 లైన్స్ మించకుండా, చిత్రంపై మినికవితలు, అర్థవంతమైన పదాలతో ఎక్కువ భావాన్ని ఇచ్చే టట్టు రాయండి. (వ్యాసాలు రాసేటట్టు కాకుండ.)

అభినందనల వెల్లువ ఈ కార్యక్రమము ముగిసిన తరువాతనే చెప్పండి.


*- గౌరిప్రసాద్ కరకవలస*
*చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృందం*
*కలం స్నేహితులు కళావేదిక*

(2023 మే నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.)





## తపస్వి కళింగ – ఏప్రిల్ 2023 లో మన కవులు




తపస్వి కళింగ - ఏప్రిల్ 2023 అంతర్జాల తెలుగు మాస పత్రిక లో మన శిష్టకరణాల కవులు, రచయితలు పన్నెండుమందివి కలిపి పదహారు రచనలను ప్రచురితమైనాయి. వీరందరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఇంకా మన శిష్టకరణాలలోని మిగిలిన కవులు, రచయితలు ఈ పత్రికకు తమ రచనలు పంపించి అచ్చుయినట్టు ప్రయత్నించగలరు. అదే విధంగా ఇంతవరకు రాస్తున్నవారు కూడా రెగ్యులర్ గా రాస్తూ అచ్చుయినట్టు చూడగలరు. అందరికి శుభాకాంక్షలు.

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | డా.సౌందర్య |
| ఇంటిపేరు | రాజపితామహుని |
| తండ్రి పేరు | ఆర్.కేశవ రావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 14-Sep-1988 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి యోన్సే యూనివర్శిటీ, ద. కొరియా |
| పనిచేసే స్థలం | దక్షిణ కొరియా |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | పిజి, ప్రత్యేక - "83 -" 85 |

| | |
|---|---|
| పేరు | సౌజన్య |
| ఇంటిపేరు | రాజపితామహుని |
| తండ్రి పేరు | ఆర్.కేశవ రావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 25-Mar-1992 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | పిజి, పాన్ - ఇండియా |

| | |
|---|---|
| పేరు | యశస్వి |
| ఇంటిపేరు | సదాశివుని |
| తండ్రి పేరు | రమణ మూర్తి |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 4-Mar-1997 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి సెయిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | POST GRADUATE |
| ప్రాధాన్యత | వైజాగ్ లో, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగం |



| | |
|---|---|
| పేరు | లోకేష్ బాలాజీ |
| ఇంటిపేరు | రౌతుల |
| తండ్రి పేరు | ఆర్.వి.రంగారావు |
| గోత్రం | ఋశిరుష |
| పుట్టిన తేది | 2-Nov-1982 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి సమ్మర్ వీచ్ |
| పనిచేసే స్థలం | మాల్దీవులు |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | DOB- "84-" 89, డిగ్రీ పైన, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | వెంకట సత్యనారాయణ |
| ఇంటిపేరు | షైనా |
| తండ్రి పేరు | ఆ.గోపాల కృష్ణ |
| గోత్రం | వశిష్ఠ |
| పుట్టిన తేది | 7-Nov-1988 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి మెడ్రోనిక్స్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | DOB- "89-" 94, ఉద్యోగి, బి.టెక్ |

| | |
|---|---|
| పేరు | వెంకటేష్ |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | గోవింద రాజు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 5-Nov-1995 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి నిర్మాణ ప్రాజెక్ట్ |
| పనిచేసే స్థలం | సలూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్-ఇండియా, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | హేమంత్ పట్నాయక్ |
| ఇంటిపేరు | భోగేల |
| తండ్రి పేరు | మల్లికార్జున్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 22-Aug-1994 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి దర్శన్ సాఫ్ టెక్ ప్రై. లి. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | తెలంగాణ, శ్రీకాకుళం, విజయనాగరం, వైజాగ్ |

| | |
|---|---|
| పేరు | హరి నరసింగరావు |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | దివంగత పి.ప్రసాద్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 25-Jan-1989 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఎఫ్ ఐ ఎస్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | బిఎస్సి బిటెక్ పైన, VIZAG, VZM, SKM, E.G. |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# ఆరోగ్యమస్తు

## హెల్త్ ఎవేర్ నెస్ సీరీస్ -2 - కుప్పిలి సురేష్ బాబు

## యువతలో గుండెపోటు వలన సంభవిస్తున్న అకస్మిక మరణాల నివారణ ఎలా?

*"హెల్త్ సిరీస్ ప్రతినెలా ఒక హెల్త్ అంశంపై రాయడానికి డా.కుప్పిలి సురేష్ ముందుకొచ్చారు. లేఖ పాఠకుల కొరకు వారికీ ధన్యవాదములు. మొదటి వ్యాసం వ్యాసం కిడ్నీ ల గురించి వేశాం..ఈనెలలో రెండో వ్యాసం వేస్తున్నాము..లేఖ".*

గుండెపోటు అనేది ఇదివరకు వయసు పైబడిన వారిలో వచ్చేది ఇప్పుడు ఎక్కువగా 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్న యువతలో వచ్చి మరణానికి దారితీస్తుంది. అప్పుడప్పుడు చిన్నారులను సైతం బలి తీసుకుంటోంది. ఒక అధ్యయనం ప్రకారము గుండెపోటు పురుషులలో 21.4% స్త్రీలలో 12.7% వస్తుందని తెలిపారు. 40 సంవత్సరముల లోపల ఉన్న వారికి ఈ గుండెపోటు వస్తే అసాధారణమైనదిగా భావించాలి. ఈ గుండెపోటు సమస్య ఆందోళన కరంగా మారి ప్రస్తుత జీవన శైలిలో 20 నుండి 30 సంవత్సరాల మధ్యనున్న యువతలో ఇది కనబడుతుంది. అయితే ఈ గుండె పోటులో రక్తము రక్తనాళాలలో రక్తపుగడ్డగా మారి గుండెపోటు వచ్చి రక్తం, ఆక్సిజన్ గుండెకు అందక అది పంపింగ్ చేయలేక గుండెపోటు వస్తుంది. అయితే ఈ గుండెపోటులో ఆ రక్తపు గడ్డ రక్తనాళాలలో ఎంత ఎక్కువ సేపు ఉంటే గుండెకు అంత నష్టము జరుగును. అయితే యువతలో గుండెపోటు లక్షణాలు అంతగా కనిపించకపోవడం అతిపెద్ద సమస్య. ఇది చాలాసార్లు నిశ్శబ్దంగా విరుచుకుబడి ప్రాణాపాయానికి దారితీయును. ఈ మధ్యన యువతలో జరిగిన మరణాలు ప్రజలలో ఆందోళనను పెంచుతున్నాయి.


గుండెపోటుకు గల కారణాలు ఏమనగా - ఈ గుండెపోటు అనేది యువతలో ఇప్పుడు కొత్తగా వచ్చినది ఏమీ కాదు. ఎప్పటినుండో యువత చనిపోతున్నారు. ఇప్పుడు మీడియా కవరేజ్ ఎక్కువవడంవలన ప్రజలకు చేరుతుంది. ప్రతిదీ మీడియాలో పదేపదే చూపించడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. దీనివలన ప్రజలలో ఈ గుండెపోటు వచ్చిన వాళ్ల సంఖ్య ఎక్కువ ఉన్నట్లు కనబడుతుంది. చిన్న వయసులో గుండెపోటు కూడా చాలా కారణాలు ఉన్నాయి. అనువంశిక జీన్స్ లో లోపాలు, పుట్టుకతో గుండెలో కొన్ని లోపాలు, కరోనరీ హార్ట్ డిసీజ్ వలన, అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, అలాగే ఇప్పుడున్న ఉద్యోగాలలో టార్గెట్ ఓరియెంటెడ్ జాబ్స్ అవ్వడం వలన, విద్యార్థులకు రేంకులగురించి మానసిక ఒత్తిడి పెరిగి తద్వారా గుండెపోటు వచ్చే అవకాశం కలదు, వర్క్ ఫ్రం హోం వలన శారీరిక శ్రమ తగ్గడం, జిమ్ములలో ఎక్కువ ఎక్సర్ సైజ్ చేయడం వలన అలాగే ఈ ఎక్సర్సైజ్ చేసే వాళ్ళు ఆల్కహాల్, గంజాయి, పొగాకు ఉత్పత్తులు తీసుకొనడం వలన మరియు కొన్ని ఉత్ప్రేరకాలు వాడడం వలన, ఎక్కువగా స్టెరాయిడ్స్ వాడటం వలన, కల్తీ మందులు కల్తీ ఆహారం తినడం వలన, హార్ట్ ఎటాక్ వచ్చిన ఒక గంటలో అనగా దీనిని గోల్డ్ అవర్ అంటారు కానీ దీనిని చాలామంది గ్యాస్ నొప్పి అనుకొని మెడికల్ స్టోర్ కి వెళ్లి ఏదో ఒక టాబ్లెట్ తెచ్చుకొని వేసుకోవడం వలన, దీనివలన హార్ట్ ఎటాక్ వచ్చిన 12 నుండి 18 గంటల మధ్యన వైద్యున్ని సంప్రదించడం వలన గుండె పూర్తిగా దెబ్బతిని మరణం సంభవించును. అలాగే అదుపులో లేని మధుమేహము, రక్త పోటు, కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగడం, జీవన్ శైలి అలవాట్లైనా ఆల్కహాలు తాగడం, పొగాకు ఉత్పత్తులను వినియోగించడం, సిగరెట్లు తాగడం వలన, విశ్రాంతి లేని జీవితము, యువత ఎక్కువగా చనిపోతున్నారంటే వారి కుటుంబ చరిత్ర లో ఎవరికైనా గుండె జబ్బులు ఉంటే తెలుసుకోవాలి. అయితే ఈ కోవిడ్ రావడం వలన గాని కోవిడ్ వ్యాక్సిన్ తీసుకొనడం వలన గాని గుండె జబ్బుల పెరుగుతుందని ఘంటాపథంగా చెప్పలేము. కాకపోతే గుండె జబ్బులు వచ్చే అవకాశం పెరుగుతుంది. అలాగే కోవిడ్ కు రక్తాన్ని గడ్డ కట్టించే స్వభావం ఎక్కువ ఉంటుంది. కనుక 2020 - మరియు 2021 సంవత్సరాల్లో వచ్చిన కోవిడ్ వలన హార్ట్ ప్రాబ్లమ్స్ పెరుగుతున్నాయా అనడం ఎంతవరకు సమంజసము? ఇందులో కోవిడ్ అనేది ఒక రిస్క్ ఫ్యాక్టర్ మాత్రమే, రెండు సంవత్సరముల క్రితం వచ్చిన కోవిడ్ వలన గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువనే దానికి ఎటువంటి రుజువు లేదు.ఈ కోవిడ్ లో రక్తం గడ్డకట్టడం అనేది ఊపిరితిత్తుల్లో గాని, గుండెలో గాని, మెదడులో గాని జరగవచ్చు. కనుక కోవిడ్ వలన కోవిడ్ వ్యాక్సిన్ తీసుకొనడం వలన గుండె జబ్బులు ఎక్కువ వస్తాయి అనే దాని మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కోవిడ్ వలనే గుండె జబ్బులు వచ్చినట్టయితే అప్పుడు కోవిడ్ వ్యాక్సిన్ సెకండ్ థర్డ్ బూస్టర్ డోసులు ఇవ్వవలసిన అవసరం ఉండదు. అంటే దీని అర్థము కోవిడ్ వ్యాక్సిన్ మన శరీరంలో దీర్ఘకాలము ఉండదు. అలాగే రక్తనాళాలలో రక్తం గడ్డ కట్టడం అనేది కూడా అప్పుడెప్పుడో వచ్చిన కొవిడ్ అని చెప్పలేము. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ గుండె జబ్బులు వచ్చే అవకాశం పెరుగును. సాధారణంగా వైరస్ వ్యాధులలో రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టడం జరుగును.


ముఖ్యమైన గుండెపోటు లక్షణాలు ఏమనగా - ఈ క్రింది లక్షణాలు ఏవైనా... కడుపు పై భాగాన ఛాతి దగ్గరలో వస్తే గుండెపోటు అని అనుమానించాలి. ముఖ్యంగా చాతిలో బరువు, మంట, చాతి మధ్యలో నొప్పి, ఊపిరి తీయడం కష్టంగా ఉండడము, నాలుక తడి ఆరిపోయినట్లు ఉండడము, మెడ, చేతులు, దవడ లాగడం, చెమటలు పట్టడం, ఆయాసము నడిస్తే ఎక్కువ అవ్వడము, కళ్ళు తిరిగి పడిపోవడం, నిద్ర పట్టకపోవడం, మధుమేహము రక్తపోటు ఉన్నవారిలో మరియు కొలెస్ట్రాల్ పెరిగిన వారిలో ఈ గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ.

నివారణ ఏమనగా- చాతీ నొప్పి వచ్చినప్పుడు గ్యాస్ నొప్పిగా భావించి అశ్రద్ధ చేయక వెంటనే వైద్యుని సంప్రదించాలి. ఎక్కువగా ఎక్సర్ సైజులు, యోగా చేయకూడదు, రిస్క్ ఫ్యాక్టర్ లేకుండా యువత చనిపోతే అనుమానించాలి గాని, వాళ్ల కుటుంబాల్లో ఎవరికైనా గుండె జబ్బులు ఉంటే వాళ్ల పిల్లలకు వచ్చే అవకాశం ఎక్కువ, కాబట్టి కుటుంబ చరిత్రను తెలుసుకోవాలి, అనారోగ్య అలవాటైన మద్యపానము, ధూమపానము పొగాకు ఉత్పత్తులు తీసుకోవడం మానేయాలి, మత్తు మందులు కూడా తీసుకోకూడదు అతి తక్కువగా శారీరక శ్రమ యోగా చేయాలి. పూర్తిగా మధుమేహము రక్తపోటు కొలెస్ట్రాలను అందుబాటులో ఉంచుకోవాలి. 30 సంవత్సరాల నుండే ప్రాథమిక గుండె పరీక్షలైనా ఈసీజీ, టుడిఈకో, టిఎంటి టెస్ట్, షుగర్ టెస్ట్, కొలెస్ట్రాల్ టెస్ట్, మూత్రపిండముల పరీక్షలు, చేయించుకోవాలి. స్వయంగా మనకు ఇష్టం వచ్చినట్లు మందులు వేసుకోరాదు, ఉప్పు, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తగ్గించాలి. అధిక బరువు ఉంటే తగ్గించాలి, మానసిక ఒత్తిడి తగ్గించాలి, డాక్టర్ సలహాతో బ్లడ్ తిన్నర్స్ మందులు వాడాలి. గాఢనిద్ర తప్పనిసరి, పై విధంగా పైన చెప్పిన సూచనలు సలహాలు పాటించి గుండె జబ్బులను. నివారించవచ్చునని సామాజిక సేవలో భాగంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు గుండె జబ్బుల అవగాహనలో భాగంగా తెలిపారు.



## ఆసక్తికర ఆహారపానీయాల పోలిక







*-రష్మీ శశాంక్*

# భూగ్రహాన్ని కాపాడుదాం

## వి లవ్ మెరీనా!



ప్రభుత్వం మరియు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎంతగా అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తున్నా పరిసరాల శుభ్రత ఒక అంతులేని ప్రక్రియ అవుతుంది. ఈ క్రమంలో ప్రజలను ఉద్దేశించి వారిని ప్రోత్సహించేందుకు మరియు అవగాహన కల్పించేందుకు వీ లవ్ మెరీనా శీర్షికతో ఒక వ్యాసం.

అది ఒక శనివారం ఉదయం చెన్నైలో. హ్యుండై గ్లోవిస్ తన కరపత్రాలను వీ లవ్ మెరీనా పేరుతో అందరికీ అందజేయడంలో ఎంతో ఆసక్తిగా ఉన్నారు. అంతేకాకుండా వాళ్లు టోపీలను, చేతికి గ్లౌజులను మరియు చెత్తను బీచ్ దగ్గర నుంచి ఎత్తివేయడానికి బ్యాగులను ఇచ్చారు.

ఇక్కడ ఆసక్తి కలిగించే విషయం ఏమంటే ఇక్కడున్న భారతీయులు అందరం ఎంతో ఆశ్చర్యపోయి ఈ పనిని చక్కగా చేసుకున్నాం. ఉద్యోగస్తులు వారి కుటుంబాలు కొరియన్స్ మరియు భారతీయులు అందరం కూడా కలిసి ఆ బీచ్ లో కొంత భాగాన్ని శుభ్రపరిచాం. కానీ అది ఒక్క రోజు కోసమే శుభ్రత అని తర్వాత తెలిసింది. ఏదైతేనేం నేను ఎంతగానో ఆనందించాను ఈ పని చేయడం వల్ల. గ్లోవిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం అవడం నాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. గ్లోవిస్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఆది విష్ణు గారి భార్యనైన నేను కొరియన్లు చేపట్టించిన ఈ సామాజిక బాధ్యతతో ఎంతో ప్రేరణ పొందాను. వారు సమాజం పట్ల నిజమైన ప్రేమ అంటే ఏంటో నాకు అర్థం అయ్యేలా చేశారు.

వారు భారతీయులకు పనులను చేయడం అలవాటు చేస్తూ చిన్నచిన్న బాధ్యతలను తీసుకోవడం అలవాటు చేయాలి అని, కేవలం ఉపన్యాసాలు ఇస్తే సరిపోదని, ప్రభుత్వంపైనే ఎప్పుడు ఆధారపడి ఉండడం సరికాదని అర్థమయ్యేలా చేశారు. ఇది ఎంతో ఉల్లాసభరితమైన సామాజిక బాధ్యతతో కూడిన ఒక చక్కటి ప్రక్రియ.

'పదండి ఒక శుభ్రమైన సారవంతమైన మరియు అద్భుతమైన ప్రపంచాన్ని తయారు చేద్దాం మీకోసం, నాకోసం.'

ఈ సమయంలో మైకేల్ జాక్సన్ పాట యొక్క భావం నాకు గుర్తుకొచ్చింది.

కొరియన్లు మనకి ఎన్నో పాఠాలు నేర్పిస్తారు. తమ దేశాన్ని ప్రేమిస్తూ సేవ చేస్తారు. అదేవిధంగా మన భారతీయులను కూడా వారు ప్రేరేపిస్తూ మనకి శుభ్రత పరిశుభ్రత పట్ల ఉండవలసిన బాధ్యతను గుర్తు చేస్తూ ఉన్నారు. అందుకే



మనం వారికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

చెత్త ఎత్తుతున్నప్పుడు బహుశా మనలో ప్రతి ఒక్కరూ అసలు చెత్త చేయకూడదు అని అర్థం చేసుకోవాలి. ఇది మనలో మరియు మన తర్వాతి తరంలో మంచి అలవాట్లను పెంపొందిస్తుంది. ఒక్క అరగంటలో 200 సంచిలో చెత్తను మేము తీయగలిగాము. ఇసుక ఎంత



శుభ్రంగా కనిపించిందో ఇంతకుముందు ఎప్పుడూ చూడలేని విధంగా. ఈరోజు నేను 200 మందిని అర కిలోమీటర్ బీచ్ ని పూర్తిగా శుభ్రం చేయడం చూడగలిగాను. అలా అయితే ప్రభుత్వం అసలు ఎంతమందిని ఉద్యోగంలో పెట్టుకోవాలి తుడిచేవారిని, శుభ్రపరిచే వాళ్ళని? అది అసాధ్యం. మనమే మంచి అలవాట్లు అలవర్చుకొని అందరికీ అవగాహన కల్పిస్తూ శుభ్రంగా పరిసరాలను ఉంచుకోవాలి. కానీ మనం చాలా తక్కువగా ఇటువంటి విషయాలను పాటిస్తూ ఉంటాం.

గ్లోవిస్ వారి ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం కాగా ఇందులో రోటరీ క్లబ్ వారు కూడా పాల్గొన్నారు. గ్లోవిస్ వారు ఇది ఒక ఉదాహరణగా ఎన్నో భారతీయ పరిశ్రమలకి అందించిందని ఆశిస్తున్నాను.

గ్లోవిస్ కుటుంబ సభ్యురాలిగా ఉన్నందుకు నేను ఎంత గర్వపడుతున్నాను.

ఇంకా ఎన్నో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని ఆశిస్తూ...





***- వందన ఆదివిష్ణు***
***సోల్ పెన్స్***

# సౌందర్యమస్తు










***-రష్మీ శశాంక్***

# భువన కరణం

## సహాయానికి సన్మిత్రుడు – కీ.శే. ఎ.వి. జగన్నాధరావు పట్నాయక్ (22 మే వర్ధంతి సందర్భంగా లేఖ నివాళి)

మరపు మనిషికి సహజం అది కేవలం మనిషి బాధపడే విషయాలను గురించి మాత్రమే అనుకోవాలి. అంతేగాని సమాజానికి సేవలనందించే వ్యక్తులను, సంస్థలను మరచిపోవడం నైజం అయిపోయింది. నేటి సమాజంలో అలా సేవలు చేసిన వ్యక్తులని, సమాజం మరచిపోయినా ఆ సేవలు చేసే వ్యక్తులు మాత్రం తన సేవలను కొనసాగిస్తూనే ఉంటారు. 10 ఏళ్ళకు పూర్వం విస్తృతంగా వివిధ సేవలనందించి ప్రస్తుతం తన సేవా నిరతిని కొన సాగిస్తున్న సేవా మూర్తి ఎ.వి. జగన్నాధరావు పట్నాయక్ గారు. పుణ్యదంపతులు కీ.శే ఆగూరు సత్యనారాయణ, వెంకటరుక్మిణమ్మలకు 1959 ఫిబ్రవరి 22న జన్మించారు.

ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం లతో పాటు ఒరిస్సాలోగల కొన్ని ముఖ్య ప్రాంతాలలో వీరు ఎన్నో వైద్య, విద్య, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు వైద్య సేవా శిబిరాల నిర్వాహణకు, వీరి ఆర్థిక సహాయం చెప్పనలవి కాదు.

ఒక ప్రక్క పలు రంగాలకు తనదైన శైలిలో సహాయాన్ని అందిస్తూ మరొకప్రక్క విద్య, సాంకేతికవిద్య, వైద్య విద్య రంగాలలో సంస్థలను స్థాపించి అటు కళాసేవను, ఇటు సమాజ సేవను చేస్తున్న వీరి సహృదయతను అందరూ కొనియాడ వలసిందే.

1969 నుండి ఒక సామాజిక వర్గం వెనుకబడిన కులాలలో ప్రభుత్వం ఇచ్చే రాయితీలను స్వీకరిస్తున్న సమయంలో వివిధ కారణాల వలన ఆ సామాజిక వర్గాన్ని వెనుకబడిన తరగతుల కులాల జాబితా నుంచి తొలగించారు. ఆ సమస్య పై రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేసి వివిధ రంగాలలోగల ఎందరో పెద్దల సలహా సహకారాలతో అవిశ్రాంతంగా కృషిచేసి ఆ సామాజిక వర్గాన్ని తిరిగి వెనుకబడిన కులాల జాబితాలో చేర్పించడంలో వీరి సేవ చారిత్రాత్మకమైనది. వీరికి విద్య పట్ల గల అపారమైన మక్కువతో వివిధ శాఖలలోగల ప్రజ్ఞావంతులైన వ్యక్తులతో సంప్రదించి ఐ.టి.ఐలను, డిగ్రీ కాలేజీను, మెడికల్ ఎలక్ట్రానిక్స్ కోర్సుల సంస్థలను స్థాపించారు. వాటిలో ఒరిస్సా రాష్ట్రంలోగల రాయగడ, పితామహల్ వద్ద ఆర్.ఐ.టి.సి అనే సాంకేతిక విద్యా వ్యవస్థను జగన్నాథ్ భవన్లో స్థాపించారు. విశాఖపట్నంలో విజే. కాలేజ్ ఆవరణలో మెడికల్ ఎస్.వి.వి. ఎలక్ట్రానిక్ కోర్సును బోధించే ఒక బయో మెడికల్ సంస్థను ప్రారంభించారు. ఇందులో శిక్షణ పొందిన వారికి ఆయారంగాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభించే తీరు గమనించి వీరి నిర్దేశకత్వంలో ప్రారంభించారు.

స్వాతి వాసంతి ఐ.టి.ఐ ను స్థాపించి తద్వారా సాంకేతిక విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించడంలో భాగంగా 1984లో శ్రీకాకుళం పార్వతీపురంలోను, 1986లో ఒరిస్సా రాయగడలోను, 1990లో విశాఖలోను ఈ సాంకేతిక విద్యా శాఖలను స్థాపించి వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థుల ఈ ఉపాధి కల్పనావకాశాలను కలిగించారు.

సాంస్కృతిక రంగాలకు వీరు సహాయసహకారాలు అందించడమే కాక స్వాతి వాసంతి కల్చరల్ అకాడమీలను ప్రారంభించి వివిధ ప్రాంతాలలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. వీరు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలకు స్పందించి పెక్కు సంస్థలు. వీరిని సత్కరించాయి. కొన్ని సంస్థలు బిరుదులను కూడా అందించాయి. వాటిలో కళామిత్ర, విశాఖరత్న, సాంకేతిక విద్యా ప్రదాత తదితరాలున్నాయి. తాను ఒక విద్యార్థిగా, అధ్యాపకుడిగా, సామాజిక కర్యకర్తగా, సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహకుడిగా, తన బాధ్యతలను నిర్వర్తిస్తున్న పట్నాయక్ వద్దకు ఎవ్వరు ఏ కార్యక్రమం చేస్తున్నామని ఆయనతో చెప్పినా వారికి తోచిన సహాయాన్ని అందించకుండా ఉండరు. సమాజంలో చేస్తానని వాగ్దానాలిచ్చే చాలా మంది కన్నా. వాటిని ముందుగానే చేసి చూపించే పట్నాయక్ లాంటి వారు చాలా తక్కువేనని. చెప్పవచ్చు.

రెండు దశాబ్దాలు ఎముక లేని ఇతని చేయి చేసిన సహాయం అంతా ఇంతా కాదు. అది పొందిన వారు మరచిపోయినా చేసిన వారు మరచిపోవడం వారి గొప్పతనానికి నిదర్శనం ఇప్పటికి తన వదాన్య గుణాన్ని చూపిస్తు సమాజంలోగల వివిధ సంఘాలకు, సంస్థలకు సహాయాన్ని అందిస్తూనే ఉన్నారు. తన కుటుంబ సభ్యులు కూడా వివిధ గౌరవమైన వృత్తులను నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనటం తండ్రి వారసత్వాన్ని అంది పుచ్చుకోవటమే, తండ్రి నడిచిన మార్గంలో కుటుంబ సభ్యులు నడుస్తూ విద్య, వైద్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణకు వారికి తోచిన సహాయాన్ని అందిస్తూనే ఉన్నారు. ధవళ వస్త్రాలు ధరిస్తూ, ఎల్లప్పుడు చిరునవ్వులు చిందిస్తూ తన వద్దకు వచ్చిన వారిని అదే నవ్వుతో తిరిగి పంపించే వితరణ శీలి పట్నాయక్.



ఒక ప్రభుత్వం లేదా ఒక ప్రభుత్వ సంస్థ ప్రారంభించ వలసిన సాంకేతిక విద్యా సంస్థలు, మెడికల్ ఎలక్ట్రానిక్స్ కోర్సులు. నేర్పే సంస్థలు, ఒక వ్యక్తి శక్తిగా నిలచి ప్రారంభించడం ఎంతైనా గొప్ప విషయం. సమాజంలో ఎన్నో ఉండి ఏమీ లేనట్టుగా బ్రతికే చాలామంది వ్యక్తులు కన్నా కేవలం సేవ చేయాలన్న సంకల్పంతో ఏదైనా సాధించవచ్చుని నిరూపించిన ఎ.వి.జగన్నాధరావు పట్నాయిక్ మార్గం రాబోయే సమాజ సేవకులకు గొప్ప రహదారి.

అటువంటి ఉత్తమ వ్యక్తి 22-5-2017 నాడు అందరినీ వదిలి దివికేగినారు.

22 మే వారి వర్ధంతి సందర్భంగా నివాళులు

***రచన - సదాశివుని లక్ష్మణ రావు***

***కూర్పు, - జన్ను(మహంతి వెంకట చంద్రబాబు***

***ప్రచురణ-వందన ఆదివిష్ణు***

## కీ.శే. బలివాడ కాంతారావు వర్ధంతి – సంస్మరణ



సుప్రసిద్ధ తెలుగు నవలా రచయిత. ఈయన ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలోని మడపాం అనే గ్రామంలో జన్మించారు. భారత సైన్యంలో వివిధ కేడర్లలో పనిచేశారు. 38 దాకా నవలలు రాశారు. ఇంకా 400 దాకా కథలు, 5 నాటికలు, రేడియో నాటికలు రచించారు ఏ దశలోనూ ప్రమాణాలపై రాజీ పడలేదు. ఆయన గుణగణాలైనటువంటి నిజాయితీ, నిక్కచ్చితనం, జాలి, దయ, కరుణ మొదలైనవి ఆయన రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయనకి తెలుగు, ఇంగ్లీషే కాక బెంగాలీ, ఒరియా కూడా వచ్చు. బలివాడ కథలన్నీ 'చదువు-ఆగు-ఆలోచించు-సాగు ' అన్న మిత్రసమ్మితంగా, ఆత్మీయంగా పాఠకులని స్వాగతిస్తాయి, వారి సంస్కారోన్నతికి దోహదం చేస్తూనే ఉంటాయి. అయినప్పటికీ, కాంతారావుగారి కథాశిల్పంలో అత్యంత విలువైన గుణం నిరాడంబరత. కథలో వెల్లడి చేయనక్కరలేని దాన్ని పాఠకులకి వదిలేసి, వెల్లడి చేసినదానికి సంభావ్యతని, ఔచిత్యాన్ని సిద్ధింపచేస్తాయి. (ఇంకా మరిన్ని రచనల విశేషాల కొరకు పాత లేఖ లు చూడగలరు )

# మన సంపదలు

## మెదడుకు మేత – మీరు మీ భూమి పంచభూతమును స్వయంగా ఎలా సమతుల్యం చేసుకుంటారు?




మా ప్రచురణ 23వ పేజీనలో చిన్ ముద్ర కాలమ్ గురించి మీరందరూ చదివారని నేను నమ్ముతున్నాను. మనల్ని ఏర్పరిచే మరియు మన పర్యావరణాన్ని మరియు విశ్వాన్ని కూడా ఏర్పరిచే ఐదు అంశాల గురించి మనకు బాగా తెలుసు. అగ్ని, గాలి, అంతరిక్షం మరియు నీరు మనం నిత్యజీవితంలో పొందుతున్నాం కదా!

మన దినచర్యలో భూమి మూలకం ఎక్కడ లభిస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా...!! మన జీవనశైలి మరియు మనం జీవిస్తున్న విధానం నుండి మనం రోజురోజుకు భూమి మూలకం నుండి దూరంగా ఉన్నాము.

*గమనిక - ఒక మూలకం పూర్తిగా లేదు మరియు ప్రతిఫలాలు భారీగా ఉన్నాయి, ఇది మనస్సు & శరీరం యొక్క వయస్సుతో సంబంధం లేకుండా ప్రముఖంగా ఉంటుంది.

భూమి మూలకం అంటే మన శరీరంలో కొంత బరువు లేదా గట్టి గా ఉండి లేదా కొంత పరిమాణాన్ని కలిగి ఉంటుంది. ప్రతి అవయవాలు, కణజాలాలు, ఎముకలు, వెంట్రుకలు, స్నాయువులు, దంతాలు, మృదులాస్థి, కణాల బయటి పొర, అవయవాల గోడలు, శరీర ఛానెల్‌లు, కండరాలు, కొవ్వు భూమి మూలకంతో రూపొందించబడ్డాయి. ఇవి భూమి మూలకం ద్వారా తయారయిన అంశాలు అయితే; పైన పేర్కొన్న అంశాలలో మనలో ప్రతి ఒక్కరూ ఎలా బాధపడుతున్నారో మీరు ఊహించగలరా? మరియు వ్యాధి(ల) యొక్క వివిధ పేర్ల ద్వారా దానిని అర్థం చేసుకోవడం ప్రారంభించాము.

మనమందరం ఒక భయంకరమైన పరిస్థితిలో ఉన్నాము, ఇక్కడ తమని తాము లేదా ఇతరులను గమనించడం ద్వారా; భూమి మూలకం లేకపోవడం మనల్ని వివిధ మనస్సు మరియు శరీర అసమానతలకు దారితీస్తోందని మనం బాగా అర్థం చేసుకోగలము. ఈ భూమి మూలకం లేకపోవడం రోజురోజుకు పెరుగుతుంది మరియు మన తరం నుండి తరువాతి తరం వరకు పెరుగుతుంది. భూమి మూలకంని మన జీవితంలోకి తిరిగి పొందడం ఎలా...జూన్ నెల కాలమ్ కోసం వేచి ఉండండి. అప్పటి వరకు అట్నార్మధనం చేయండి ..



హోలిస్టిక్ హెల్త్ మెంటర్

కల్లోలిని పాత్రో

kallolinipatro@yahoo.com

youtube - @connectwithself

## రిటర్నింగ్ టు వన్ నెస్



గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.

'రిటర్నింగ్ టు వన్ నెస్ - ది సెవెన్కీస్ ఆఫ్ అసెన్షన్' అనే గ్రంథము, లెస్లీ టెంపుల్ థర్స్టన్ రాసిన మరియు ప్రతి కుండలినీ యోగి తప్పక చదవాలిసిన అద్భుతమైన పుస్తకం.. తరువాతి మూడు పేరాలు ఈ అంతర్దృష్టిగల పుస్తకం నుండి సారాంశాలు.

కాంతి శరీరం ఒక కోర్ లేదా కేంద్ర అక్షాన్ని కలిగి ఉంటుంది, దాని నుండి చక్రాలు ఉద్భవించాయి. సంస్కృతంలో ఈ కోర్ ని సుషుమ్నా అంటారు, మరియు ఇది భౌతిక వెన్నెముకకు దాదాపుగా అనుగుణంగా ఉంటుంది. శుషుమ్నా అనేది కాంతి మార్గం. ఇది మనలో ప్రతి ఒక్కరిలో జ్ఞానోదయం యొక్క ప్రకాశవంతమైన కోర్. ఇది విశ్వము యొక్క కేంద్రం, మరియు బైబిల్లో దీనిని 'ట్రీ ఆఫ్ లైఫ్' అని పిలుస్తారు.అది దానికి అనేక పేర్లలో ఒకటి. దాని శక్తి లేదా కాంతి "శాఖలు" అన్ని విభిన్న అన్ని శరీరాల పరిమాణ కోణాలుకు వ్యాపించి ఉంటుంది.

చాలా మంది అనుభవము సత్యముకి విభిన్నముగా ఉండడము వలన కోర్ ఉందని మరియు దానిని అనుభూతి పొందరు. వ్యక్తిత్వంతో ప్రభావితము అయిన ముసుగులు - భయాలు, అసమతుల్యత, ప్రతికూల మరియు పరిమితం చేసే నమ్మక వ్యవస్థలు మరియు మొదలగునవి - .దాని (కోర్) చుట్టూ గట్టిగా చుట్టుముట్టబడి మన చేతన దృష్టి నుండి దానిని దాచిపెడతాయి. వాస్తవానికి, అవి మందపాటి, నలుపు తోలు వంటి పూతని పోలి కోర్ చుట్టూ ఉంటాయి చక్రాల మధ్య తాళాలు (గంధులు) ఉన్నాయి, ఇక్కడ ముసుగులు కుంచించుకుపోయి మన శరీరం ద్వారా కాంతి మరియు శక్తి ప్రవాహంని ఆటంకిస్తాయి. కుండలిని యొక్క ప్రకాశించే ప్రవాహం, ఒకసారి జాగృతి చెంది, పైకి కదిలి, తాళాలను తెరచి (గ్రంధులని భేదించి) సర్వఐక్యత స్పృహని బహిర్గతం చేస్తాయి. ఈ తాళాలు (గ్రంధులు) మనం అందుకోగల కాంతి పరిమాణం పరిమితం చేసి, తద్వారా మనల్ని పరిమిత వ్యవస్థలో ఉంచుతుంది. మనము అత్యుత్తమ ప్రకంపనలు అందుకున్నప్పుడు మనము పరమాత్మకన్నాభిన్నము అనే విస్వాసము మరియు పరిమితి విశ్వాసాలు వదిలివేస్తాము, కుండలిని తాళాలను తెరుస్తుంది (గ్రంధులను భేదిస్తుంది) మరియు తెరలను తుడిచివేస్తుంది. కుండలిని ఆరోహణ, కోర్ నుండి వెలువడే ఐక్యత యొక్క కాంతి మరియు, మూలాధార చక్రం (మొదలు చక్రం) నుండి సహస్రార చక్రం (కిరీటం చక్రం) వరకు కలయిక మన స్పృహలోకి వస్తాయి.

ఒక దారం లాంటి కాంతి ప్రవాహం లేదా కుండలిని మూలం (మూలాధారం) నుండి కిరీటం (సహస్రార) వరకు పూర్తిగా పైకి లేచినపుడు, అహంకార పరిమితితో అంతరాయం లేకుండాఉన్నపుడు, మనం ఐక్యత స్పృహను అనుభవించడం ప్రారంభిస్తాము. సంస్కృతంలో దీనిని సమాధి స్థితిగా పిలుస్తారు. క్రైస్తవ చర్చి దానిని "అన్ని అవగాహనలను అధిగమించే శాంతి" అని సూచిస్తుంది. మనము, అహంకార స్పృహలో ఉండి ఆటంకించే, పరిమితం చేసే తాళాలని భేదించి మనం ఆత్మసాక్షాత్కార మార్గంలో పురోగమిస్తున్నపుడు, ఆ దారము (ధార) విస్తృతమవుతుంది మరియు మన సమాధి స్థితి అభివృద్ధి చెంది పెరుగుతుంది. సమాధి అనేది కోర్ యొక్క కాంతి యొక్క వాస్తవ అనుభవం మరియు విశ్వజ్ఞానానికి ప్రారంభము - జ్ఞానోదయం యొక్క ప్రారంభం.

